
## కల్తీ మద్యం కేసులో కీలక మలుపు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులోని ఐదుగురు ప్రధాన నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఎక్సైజ్ పోలీసులు ఈరోజు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. ఈ కేసులో ఏడుగురు నిందితులను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్లపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.


# నిజం చెప్పుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | శనివారం | 27-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:341 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు

- జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్
- 2001-2008 మధ్య పుతిన్, జార్జ్ బుష్ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ బహిర్గతం
- పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని ప్రశ్నించిన పుతిన్

డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ ఆ వివరాలను బహిర్గతం చేసింది.



## మహిళలకు రూ.2500, తులం బంగారం

# హామీలు ఏమయ్యాయి?

### కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయి

- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుందని ఎద్దేవా
- సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ
- మా అయ్య మొనగాడు
- రేవంత్ రెడ్డి కిస్మత్ బాగుండి సీఎం అయ్యారు
- కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతామన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు."మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు.తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు.

## త్రిపుర అసెంబ్లీ స్పీకర్ విశ్వ బంధు సేన్ కన్నుమూత



డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
త్రిపుర అసెంబ్లీ స్పీకర్ విశ్వ బంధు సేన్ శుక్రవారం బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారని అధికారులు తెలిపారు. ఆయన వయసు 72. దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా సేన్ గత కొన్ని నెలలుగా బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆగస్టు 8న ఆయనకు తీవ్రమైన సెరిబ్రల్ స్ట్రోక్ రావడంతో త్రిపురలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స జరిగింది. మెరుగైన చికిత్స కోసం ఆ తర్వాత ఆయన్ను బెంగళూరులోని ఒక ఆసుపత్రికి తరలించగా, అక్కడే ఆయన మరణించారు.

## ఎంసీజీలో సరికొత్త చరిత్ర..

- బాక్సింగ్ డే టెస్టుకు పోటెత్తిన అభిమానులు.. బద్దలైన పాత రికార్డులు
- ఒకే రోజు 94,199 మంది హాజరుతో ఎంసీజీలో సరికొత్త రికార్డు
- 2015 ప్రపంచకప్ ఫైనల్ రికార్డును అధిగమించిన హాజరు



డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
ప్రతిష్ఠాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ) ఓ అరుదైన రికార్డుకు వేదికైంది. యాషెస్ సిరీస్‌లో భాగంగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు తొలి రోజు ఆటను వీక్షించేందుకు రికార్డు స్థాయిలో 94,199 మంది అభిమానులు తరలివచ్చారు. దీంతో ఈ మైదానంలో ఒక క్రికెట్ మ్యాచ్‌కు అత్యధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరైన రికార్డు నమోదైంది.గతంలో 2015 ఐసీసీ ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌కు 93,013 మంది హాజరయ్యారు. ఇప్పటివరకు అదే అత్యధికం కాగా, తాజా మ్యాచ్ ఆ రికార్డును బద్దలు కొట్టింది. అంతేకాకుండా ఒక టెస్ట్ మ్యాచ్‌లో ఒకే రోజు అత్యధిక ప్రేక్షకులు హాజరైన రికార్డు కూడా నమోదైంది.




## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు హైదరాబాద్ వాసుల దుర్మరణం
- నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- మృతులంతా హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల, బత్తలూరు గ్రామాల మధ్య 40వ నంబరు జాతీయ రహదారిపై ఈ విషాదం చోటుచేసుకుంది.

## దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలి

- ఢిల్లీ వాయుకాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన
- పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని ఆశాభావం



న్యూఢిల్లీ,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై వివిధ సంస్థలు, రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పందించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సంబంధిత సంస్థలు దీనికి పరిష్కారం కనుగొంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగించే విధానాల కంటే దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

- క్రిస్మస్ ముగియడంతో హైదరాబాద్ వైపు విపరీతంగా వాహనాల ఒత్తిడి
- టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్
- ట్రాఫిక్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
వరుసగా వచ్చిన క్రిస్మస్ సెలవులు ముగియడంతో హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారి భారీ ట్రాఫిక్‌తో నిండిపోయింది. క్రిస్మస్ అనంతరం ఆఫీసులు, కాలేజీలు, పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో ఒకేసారి లక్షలాది మంది హైదరాబాద్ వైపు ప్రయాణం చేయడంతో రహదారిపై వాహనాల ఒత్తిడి విపరీతంగా పెరిగింది.ప్రత్యేకంగా పంతంగి, చౌటుప్పల్, కోర్లపాడు టోల్ గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.



## సంక్రాంతి రద్దీకి ఊరట

- కాకినాడ, నాందేడ్, మచిలీపట్నం నుంచి రైళ్లు
- జనవరి 11వ తేదీ నుంచి అందుబాటులోకి
- సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్న దక్షిణ మధ్య రైల్వే

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం కాకినాడ, సికింద్రాబాద్ మీదుగా వికారాబాద్, నాందేడ్ మార్గాలలో, అలాగే మచిలీపట్నం మార్గంలో మొత్తం ఆరు ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే నిర్ణయించింది.

## భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌కు శ్రీకారం

- తిరుపతిలో ఆర్ఎస్ఎస్ చీఫ్, సీఎం చంద్రబాబు..
- తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌ను ప్రారంభించిన మోహన్ భగవత్, చంద్రబాబు
- పిల్లలకు స్పైడర్‌మ్యాన్ కాదు, హనుమంతుడి గురించి చెప్పాలన్న సీఎం
- సాధారణ భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన భగవత్



అమరావతి,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుపతిలో ఒకే వేదికను పంచుకున్నారు. స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 7వ భారతీయ విజ్ఞాన సమ్మేళన్2025ను ఇరువురూ సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. "భారతీయ దృక్పథంతో సమగ్ర అభివృద్ధి" అనే థీమ్‌తో విజ్ఞాన భారతి ఈ నాలుగు రోజుల జాతీయ సైన్స్ సదస్సును నిర్వహిస్తోంది.

## ట్యాపింగ్‌పై సిట్ స్పీడ్

- రెండు వారాల పాటు ప్రభాకర్ రావును ప్రశ్నించిన సిట్ అధికారులు
- జనవరి 16న సుప్రీంకోర్టుకు విచారణ నివేదిక సమర్పించనున్న సిట్



హైదరాబాద్,డిసెంబర్26,(నిజం చెప్పుతాం)
తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇవాళ విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రెండు వారాల పాటు కస్టడీలో విచారించిన అనంతరం, గడువు ముగియడంతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయనను విడిచిపెట్టారు.సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈనెల 12న సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్ రావును అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఆయన విచారణకు సహకరించడం లేదని భావించి కస్టడీని పొడిగించారు.

# భద్రుతండ ముత్యాలమ్మను రెండు ముక్కలుగా చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నిజం న్యూస్ డిసెంబర్ 26 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏనుకూరు మండల పరిధిలోని భద్రు తండ ముత్యాలమ్మ విగ్రహాన్ని ఎన్నికల ముందు రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ముత్యాలమ్మ ను రెండు ముక్కలుగా చేసి వేరువేరు చోట వేయడం జరిగింది ఇది గమనించిన గ్రామస్తులు ఊరికి ఏం జరుగుతుందో అని భయపడుతూ ఊరికి ఏమైనా అరిష్టం జరుగుతుందనే భయంతో నిన్న బ్రాహ్మణులను పిలిచి దానిని ఏ విధంగా పరిష్కరించాలో అనే అంశం మీద భద్రు తండ గ్రామ పెద్దలు విచారణ చేయడం జరిగింది ముత్యాలమ్మ విగ్రహాన్ని ఎవరో తాంత్రికూడు విగ్రహంను రెండు ముక్కలుగా చేసి ఒక ముక్కను వెనకాల పత్తి చేనులో బోర్ల వేయడం జరిగింది



# పాలకవర్గం వచ్చేది ఎన్నడు?




నిజం న్యూస్ డిసెంబర్ 26, (వైరా నియోజకవర్గ రిపోర్టర్ ): జూలూరుపాడు మండల పేరుతో ఉన్న పంచాయతీకి పాలకవర్గం వచ్చేది ఎన్నడు? జూలూరుపాడు గ్రామపంచాయతీ ఏజెన్సీ పరిధిలోకి రాదు జనవరి కల్లా ఎలక్షన్లు జరపాలి అంటూ కొందరు హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి వితంతమే అయితే ఇది ఇలా ఉండగా గ్రామ పంచాయతీలో తక్షణమే గ్రామ పంచాయితీ ఎన్నికలు నిలిపివేయాలి అంటూ ఉత్తర్వులు రాగా తక్షణమే నిలిపివేయడం జరిగినది ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీలో పాలకవర్గం లేక అస్తవ్యస్తంగా పరిస్థితులు మారాయి అంటూ కొందరు గ్రామపంచాయతీ ప్రజలు తెలుపుతున్నారు పారిశుద్ధ పనులు నిలిచిపోయే పరిస్థితులు కనబడుతున్నవి పాలకవర్గం ఉంటే వారు చెప్పిన పనులు సంబంధిత అధికారులు కార్మికులు చేసేవారు ఇప్పుడు అలా చేసే పరిస్థితి లేనివిధంగా కనపడుతూ ఉంది పంచాయతీ ట్రాక్టర్ నడిపే పరిస్థితి లేదు అన్నట్లుగా ఉంది వ్యవహారం గ్రామపంచాయతీకి పాలకవర్గం వచ్చేది ఎన్నడు? పారిశుద్ధ్య పనులు చక చకా జరిపేది ఎన్నడూ? అంటూ గ్రామపంచాయతీ ప్రజలకు కొందరు తెలుపుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సోయిలేని మాటలు

**- కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు సీఎం దిగజారుడుతనానికి నిదర్శనం**

**- హామీలు ఎందుకు అమలు చేయలేదో చెప్పే ధైర్యం ఉన్నదా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి సోయిలేని మాటలు, సోయిలేని విమర్శలు అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారు**



నిజం న్యూస్ డిసెంబర్ 26 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ముఖ్యమంత్రి పూర్తిగా మాటలకే పరిమితమై, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని దుయ్యబట్టారు కొడంగల్ లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన ముఖ్యమంత్రే, ఇలా అనుచిత వ్యాఖ్యలతో వివాదాలు సృష్టిస్తూ, వార్తల్లో నిలువడం దురదృష్టకరమని మండిపడ్డారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని నెరవేర్చినవి ఎన్ని లెక్కలు చెప్పాలని గిరిబాబు సూటిగా డిమాండ్ చేశారు. అసలు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నదా? అని ఆయన ప్రశ్నించారు. హామీల గురించి ప్రశ్నించిన కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు పై వ్యక్తిగత దూషణలకు దిగడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సహనం శాశ్వతం కాదని, సరైన సమయంలో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు హెచ్చరించారు.

# బీజేపీ బలవంతపు చేరికలు మానుకోవాలి,

**- ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

గుడిహత్నూర్ బజారత్నూర్ డిసెంబర్ 26 (నిజం చెపుతాం ప్రతినిధి)బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి బి గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందిన, గారులే పూజ భర్త జేజేరాం మరియు ఉప సర్పంచ్ సూర్యకాంత్ లతో పాటు యువకులు నగనాథ్ ఈరోజు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిస్తే ప్రజల మద్దతుతో విజయం సాధించానని, తనకు బలవంతంగా బీజేపీ కండువా కప్పి విజయం బీజేపీ ఖాతాలో వేశారని అన్నారు. కానీ నేనెప్పుడూ ప్రజల మనిషిని ప్రజల కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి అభ్యర్థులను గెలిపించుకునే దమ్ము లేకనే స్వతంత్ర అభ్యర్థులను, బీఆర్ఎస్



సర్పంచులకు పాగా వేస్తున్నారని అన్నారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అనడం జాతీయ పార్టీలకు అలవాటే అన్నారు. భూతాయి బి గ్రామ అభివృద్ధి పూర్తిగా తన బాధ్యత అని, కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. వీరితో పాటు నాయకులు వికాస్ పాల్గొన్నారు

# కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు!!



**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూక్యా జాన్సన్ నాయక**

జన్నారం,డిసెంబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ మండలం సింగపూర్ నుండి బీజేపీ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు వారికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ మరియు బీజేపీ పార్టీల నుండి ఆకుల పెద్ద రాజన్న,కొట్టే మోహన్,కంటెస్టెడ్ సర్పంచ్,అడిదెల లింగన్న,మాజీ సర్పంచ్,బిల్లశంకర్,కుందరపు శ్రీను,కర్ణాల గంగన్న,కుందరపు శేఖర్,లింగాల నవీన్,కొట్టే నాగేష్,సిద్ధి నవీన్,బిల్ల మనోహర్,ఆకుల వెంకటేష్,గౌండ్ల శ్రీను,కట్ట నాగన్న,కట్ట అశోక్,లావుద్య మహేందర్,నూనావత్ వినీష్,బనావత్ పరశురామ్,భూక్యా మంగ్య,జెకా మహేందర్,జైనీ రాజేందర్,సుక్క రాజన్న,నూనావత్ భీముడు,కుందరపు లింగన్న,తోట సత్తన్న ఎస్కె అమీర్ ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు..ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గులాబీ జెండాని అండగా ఉంటుందని కాంగ్రెస్ బిజెపి పార్టీలు తెలంగాణకు చేసింది శూన్యమని గత పదేళ్ళ పాలనలో తెలంగాణ సాధకులు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ వర్ధంతి

డిసెంబర్ 26:నిర్మల్ జిల్లా (ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ నిర్మల్ జిల్లా కోర్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాయకులు మాట్లాడుతూ, మెదక్ జిల్లా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో నిర్వహించే కేవల్ కిషన్ ముదిరాజ్ గారి జాతరను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం గర్వకారణమని తెలిపారు. కేవల్ కిషన్ ముదిరాజ్ పేదల కోసం జీవితాంతం పోరాడిన తెలంగాణ పోరాటాల యోధుడని, దోపిడీదారుల గుండెల్లో దడ పుట్టించి రైతు కూలీల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన ప్రజల మనిషి అని కొనియాడారు.విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న ఆయన, పేదల అభ్యున్నతి కోసం భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు.



ప్రతి సంవత్సరం మెదక్ జిల్లా చేగుంట మండలంలో జరిగే జాతర కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎడ్ల బండ్లపై పెద్ద ఎత్తున హాజరై కేవల్ కిషన్ ముదిరాజ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తారని తెలిపారు.అనంతరం నాయకులు విప్లవ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నిర్మల్ జిల్లా కోర్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# నేరడిగొండ ఆధార్ నమోదు కేంద్రం పునః ప్రారంభం

నేరడిగొండ డిసెంబర్ 26(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా సాంకేతిక కారణాల రీత్యా మూతబడి ఉండడంతో మండలవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సామజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ కొంతమంది యువకులతో కలిసి సెప్టెంబర్ నెల 17వ తేదీన మండల తహశీల్దార్ ఎంఎ కలీంను కలిసి వినతిపత్రం అందజేసి, ప్రజలు ఆధార్ కార్డును అప్డేట్ చేయాలన్న, చిన్నపిల్లల నూతన ఆధార్ కార్డు నమోదు చేయాలన్న ఇతర మండలాలకు వెళ్లాల్సిన వస్తుందని, ఆ మండలాల ఆధార్ సెంటర్ వారు వారి మండల ప్రజలకు ఇస్తున్న ప్రాధాన్యత నేరడిగొండ మండల ప్రజలను పట్టించుకోకపోవడం బాధించిందని అన్నారు. వీలైనంత త్వరగా ఆధార్ నమోదు కేంద్రాన్ని పునః ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ... ఎట్టకేలకు




ఆధార్ సెంటర్ ప్రారంభమవ్వడం సంతోషకరమని, వినతిపత్రం ఇచ్చిన వెంటనే స్పందించిన మండల తహశీల్దార్ ఎంఎ కలీం, మీసేవ నిర్వాహకుడు సుధాకర్ లకు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# సొంతగూటికి చేరిన లఖంపూర్ సర్పంచ్ సుజాత - గంగాధర్

**- అమాయకమైన సర్పంచులను ప్రలోభాలకు గురి చేస్తే సహించబోము**

నేరడిగొండ డిసెంబర్ 26 (నిజం న్యూస్ ప్రతినిధి ):నెరడిగొండ మండలంలోని లఖంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సెడ్మకి సుజాత భర్త గాంగధర్ మరియు ఉప సర్పంచ్ రేంగే పూజ ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. అమాయకమైన బీఆర్ఎస్ సర్పంచులను కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు గురి చేస్తుందని, దమ్ముంటే కాంగ్రెస్ బలపరచిన



అభ్యర్థులను గెలిపించుకునే సత్తా ఉండాలి కానీ, ఇలా ఇతర సర్పంచులను చేర్చుకోవడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ ఉన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం

నాగారం డిసెంబర్ 26.నిజం చెపుతాం... నాగారం మండలం పసునూరు గ్రామంలో గొర్రెలు మరియు మేకలలో ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ కమటం సునీత శ్రీను శుక్రవారం ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా1200 గొర్రెలు, 204 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి మాట్లాడుతూ జీవాలలో నట్టల వలన పారడం మరియు బరువు పెరగకపోవడం ,ప్రత్యుత్పత్తి సమస్యలు తలెత్తడం ,జీవాలు తిరిగి కట్టకపోవడం మరియు రోగ నిరోధక శక్తి క్షీణించడం వంటి సమస్యలు తలెత్తుతాయని కావున రైతులు ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్య



సిబ్బంది పసునూరు జె వి ఓ నాగరాజు, ఫణిగిరి యల్ యస్ ఏ , టి మురళి , నవీన్ మరియు రైతులు ఉప్పుల వెంకన్న, ఉప్పుల వెంకటేష్ ,ఉప్పుల పెద్ద గంగరాజు, తోడుసు ప్రవీణ్ ఉప్పుల రవి లు పాల్గొనడం జరిగింది

# వైభవంగా తిరుప్పావడ సేవలు, మహాలక్ష్మి యజ్ఞం





నేరేడుచర్ల డిసెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్ నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా శుక్రవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవలు, మహాలక్ష్మి యజ్ఞాన్ని నిర్వహించారు, ఆలయ పజారిబృందావనంశ్రీరామనరసింహతేజ,నరసింహలఆధ్వర్యంలో వేకువజామున ప్రత్యేక అభిషేకాలు, తిరుప్పావై 11వ పాశురాన్ని పఠించారు, అనంతరం ఆలయ ఆవరణలో నిమంటపంలో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా శ్రీ మహాలక్ష్మి హనుమత్ నరసింహ సుదర్శన యజ్ఞాన్ని నిర్వహించారు, అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు భక్తులు పాల్గొన్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలురాచకొండ నాగమాధవరావు, మా శెట్టి సైదయ్య, అళ్ళు శేఖర్, కందిబండ శ్రీనివాసరావు,ముక్కపాటి వెంకటేశ్వరరావు, మా శెట్టి మోహన్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ముఖపాటి శ్రీను, గెల్లి లక్ష్మీనారాయణ,కొక్కండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోగ్రెస్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ సమావేశం

**- ఎమ్మెల్సీ పింగలిశ్రీ పాల్ రెడ్డికలిసిన**

**- రాష్ట్ర అడిట్హాూమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి హాూ**

సూర్యాపేట జిల్లా, డిసెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్: ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్ రెడ్డిని ద్వారా నియమాక పత్రం అందుకున్న చల్లా ప్రభాకర్ రెడ్డి పి.ఆర్.టి.యుహాూరాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనహాూహాూచల్లా ప్రభాకర్ రెడ్డిహాూహాూపి.ఆర్.టి.యు. టీచర్స్ యూనియన్హాూఎమ్మెల్సీహాూపింగిలి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి,సుంకరిబిక్షంగౌడ్ఆడిట్ కమిటీ చైర్మన్ నామిరెడ్డి సోమిరెడ్డి ది.26/12/2025.శుక్రవారంహైదరాబాద్హాూపిఆర్టియు శాఖ కార్యాలయం వారిని కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు.శాఖ సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి,తీగల నరేష్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మన్నెం వెంకట రెడ్డి,కట్టా శ్రీనివాస రెడ్డి,నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకట్ రెడ్డి , హుజూర్నగర్ మండల శాఖ అధ్యక్షులు వేముల శ్రీనివాస్హాూతదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రోగ్రెస్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ సమావేశం




**- ఎమ్మెల్సీ పింగలిశ్రీ పాల్ రెడ్డికలిసిన**
**- రాష్ట్ర అడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా, డిసెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్: ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్ రెడ్డిని ద్వారా నియమాక పత్రం అందుకున్న చల్లా ప్రభాకర్ రెడ్డి పి.ఆర్.టి.యు రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన చల్లా ప్రభాకర్ రెడ్డి పి.ఆర్.టి.యు. టీచర్స్ యూనియన్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి,సుంకరిబిక్షంగౌడ్ఆడిట్ కమిటీ చైర్మన్ నామిరెడ్డి సోమిరెడ్డి ది.26/12/2025.శుక్రవారం హైదరాబాద్ పిఆర్టియు శాఖ కార్యాలయం వారిని కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు.శాఖ సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్ రెడ్డి,తీగల నరేష్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మన్నెం వెంకట రెడ్డి,కట్టా శ్రీనివాస రెడ్డి,నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకట్ రెడ్డి , హుజూర్నగర్ మండల శాఖ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెన్షనర్ భవనంలో రిటైర్ ఉద్యోగస్తులకు సన్మానం

నేరేడుచర్ల, డిసెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్: తేదీ 26 12 25న భవనము నందు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన చింతల మల్లయ్య ఇంజమూరు ఎల్లమ్మ జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా నూకల కమలమ్మ 2 ఝాన్సీ లక్ష్మి మూడు సీతారాములు జిల్లా అధ్యక్షులు బి రాంబాబు ప్రధాన కార్యదర్శి డి శ్యాంసుందర్ రెడ్డి కోశాధికారి అమిత్ ఖాన్ లకు పూలమాలలతో ఘనంగా సన్మానించినది సేవా కార్యక్రమంలో భాగంగా ఇద్దరు వికలాంగులకు ఒకటి నవీన్ రెండు అనిల కు ఒక్కొక్కరికి 2000 రూపాయల చొప్పున నిత్యవసర సరుకులను బహుకరించడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి పెన్షనర్ తన ఆర్థిక భద్రతను కాపాడుకోవాలని జీవితాంతం ఆనందంగా గడపాలని ప్రతి పెన్షనర్ పెన్షన్ పొందడానికి కీర్తిశేషులు డిఎస్ నకార ఫలితంగా పెన్షన్ ప్రభుత్వం బిక్ష కాదని అది హక్కు అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వైవిచంద్ర చూడు గారు తీర్పు పెన్షనర్ కు



కావలసిన డిఏలు ఉచిత వైద్య సౌకర్యం పిఆర్సి రావలసిన బకాయిలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ సత్యనారాయణ బి బుద్ధారెడ్డి బి లక్ష్మారెడ్డి సిహెచ్ వీరభద్రరావు కే రంగారెడ్డి పి శ్రీరామ్ రెడ్డి పీ తెరిసా డి వెంకటమ్మ జి రామస్వామి బి సుందరయ్య ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనినారు

# ఫణిగిరి చిన్నాపురం తండా దారిలో అభివృద్ధి పనులు



నాగారం, డిసెంబర్ 26. నిజం చెపుతాం నాగారం మండలంలోని ఫణిగిరి, చిన్నాపురం దారి నుండి వెళ్లే తండా వరకు గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు శుక్రవారం అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా దారిలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి, మట్టి పోసే పనులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి పాల్గొని పనులను పరిశీలించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ, తండా ప్రాంత ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ వంతు సహకారం అందించారు.గ్రామ ప్రజలు సర్పంచ్ చొరవను అభినందిస్తూ, ఈ రహదారి అభివృద్ధి వల్ల తమకు ఎంతో ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి, జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ భాను ప్రసాద్ యాదవ్, బాలకృష్ణ, జంపాల రవి, లక్ష్మీకాంత్, వెంకట్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, రెడ్డి మల్ల విజయ, వార్డ్ మెంబర్స్ రావుల యాదమ్మ సత్తయ్య, కడియం నరేష్, భాష కళ్ళ ఉష, భాష మల్ల బాబు, కాంగ్రెస్ నాయకులు సందీప్, శ్రీను, యూత్ అధ్యక్షులు కన్నబోయిన మహేష్, వెంకన్న, రేఖ్యరేఖ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# శ్రీఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారికి సుప్రభాత సేవ కార్యక్రమం

హుజూర్నగర్ మండలం డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో వేచి ఉన్న శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానములో సుప్రభాత సేవ శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి సేవ కాలము ఆరగింపు మంగళ శాసనం పాసురు తాత్పర్యం పల్లకి సేవ తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది శుక్రవారం సందర్భంగా ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమం తదుపరి గోపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు శ్రీనివాసచార్యులు రంగాచార్యులు యరగాని గోపాలు గురవయ్య నరసింహారావు పూర్ణ బ్రహ్మ వెంకటేశ్వర్లు సత్యనారాయణ రాంబాబు చంద్రయ్య అను సూర్య ఉషారాణి



మమత అరుణమ్మ సక్కుబాయమ్మ ఎలమంచమ్మ అనురాధ భ్రమరాంబ లక్ష్మి సరిత ప్రశాంతి వినోదిని ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ వై రమేష్ వై ఉపేందర్ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఆర్జీయూకేటీ విద్యార్థినీలకు జాతీయ స్థాయి క్రీడా గౌరవం- ఎల్ఐసి స్కాలర్‌షిప్‌తో విద్యార్థినికి గుర్తింపు




డిసెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఆర్జీయూకేటీ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్) బాసర క్యాంపస్‌కు చెందిన విద్యార్థినీలు జాతీయ స్థాయిలో మరోసారి తమ ప్రతిభను చాటారు. ఏఐయూ (అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ట్రిబుల్ ఐటీ బాసర విద్యార్థినీలు ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించిన అంతర్గత బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలు ఈ జాతీయ పోటీలకు అర్హత సాధించారు. బెంగళూరులోని క్రిస్ట్ విశ్వవిద్యాలయం వేదికగా డిసెంబర్ 29 నుంచి జనవరి 3 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యాలయాలకు చెందిన జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయి. జాతీయ స్థాయికి ఎంపికైన 11 మంది విద్యార్థినీలతో కూడిన జట్టుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఏ. గోవర్ధన్ స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేసి అభినందించారు.ఇదే సందర్భంలో, ఆర్జీయూకేటీ బాసర పీయూసీ మొదటి సంవత్సరం విద్యార్థిని వి హెచ్. సాయి మైథిలికి ప్రతిష్ఠాత్మక ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ లభించడం విశేషం. 10వ, 12వ తరగతుల్లో మంచి మార్కులు సాధించి, తక్కువ కుటుంబ ఆదాయం కలిగిన ప్రతిభావంతులైన విద్యార్థినీలకు ఈ స్కాలర్‌షిప్ అందించబడుతుంది.ఈ సందర్భంగా ప్రొ. ఏ. గోవర్ధన్ విద్యార్థినీలను అభినందిస్తూ, కష్టపడి చదివి, క్రీడలతో పాటు విద్యలోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డా. ఎస్. విఠల్, ఎస్. శేఖర్, డా. దిల్ బహార్, డా. కాశన్నతో పాటు హిమబిందు, వినోద్, శ్యామ్ బాబు, నాగలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ'గా ప్రీతి యాదవ్: జైపూర్‌లో మెరిసిన తెలుగు తేజం

**- భద్రాచలం పట్టణానికి చెందిన ప్రీతి యాదవ్**

భద్రాచలం డిసెంబర్ 26(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: జైపూర్: రాజస్థాన్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక మిస్ టీన్ ఇండియా' గ్రాండ్ ఫినాలేలో తెలంగాణ అమ్మాయి ప్రీతి యాదవ్ తన ప్రతిభతో ఆకట్టుకుంది. ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆమె, ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ' కిరీటాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర కీర్తిని చాటింది.ఈ పోటీల కోసం దేశం నలుమూలల నుండి దాదాపు 10,000 మంది యువతులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఎంతో మంది పోటీదారుల మధ్య జరిగిన వివిధ వడపోత దశలను దాటుకుని, తుది పోరులో ప్రీతి యాదవ్ విజేతగా నిలిచింది.జైపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ గ్రాండ్ ఫినాలేలో, మోడలింగ్ రంగంలోని ప్రముఖులు మరియు న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు. ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వం మరియు తెలివితేటలతో న్యాయనిర్ణేతలను మెప్పించిన



ప్రీతి, తెలంగాణ ప్రతినిధిగా టైటిల్ గెలుచుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కలలు కనడం మాత్రమే కాదు, వాటిని నిజం చేసుకోవడానికి పడే శ్రమ ముఖ్యం" అని నిరూపిస్తూ ప్రీతి యాదవ్ ఈ ఘనత సాధించింది.

# రామ అవతారంతో దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య

భద్రాచలం డిసెంబర్ 26(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగాకొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు స్వామివారు రామ అవతారంతో భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రామ అవతారంతో స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తుండగా, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతోంది. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 26(నిజం చెపుతాం) నారాయణఖేడ్ పట్టణం శ్రీ రామ మందిరం (అయ్యప్ప సేవ సమితి) ఆధ్వర్యంలో ఈనెల తేదీ : 28 ఆదివారం రోజున జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని శ్రీ రామ మందిర సన్నిధాన అయ్యప్ప గురు స్వామి కోస్గికర్ శివానంద్ గురు స్వామి గారి ఆధ్వర్యంలో జరగనుంది ఈ కార్యక్రమంలో గురు స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవలో భాగంగా గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ రామ మందిర అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఈ రక్తదాన శిబిరాన్ని యువతీ యువకులు ముందుకొచ్చి ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో మల్లు పటేల్ గురు స్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, డి ఓం ప్రకాష్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి,



దత్తు గురుస్వామి, రాచప్ప గురుస్వామి,సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి,నగేష్, మదన్ లాల్, సూర్య కిరణ్,నరేష్, గురు స్వాములు,స్వాములు పాల్గొన్నారు

# ఇండ్ల స్థలాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం: ఎమ్మెల్యే

**- ఎమ్మెల్యే**
**- పాత్రికేయుల రిలే నిరాహార దీక్షకు ఏలేటి సంఘీభావం.**





డిసెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని డీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. లేదంటే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో పాత్రికేయులకు అండగా నిలిచి వారి న్యాయమైన డిమాండ్ ల్లను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్ (చందు), పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, నరేందర్, నవీన్, పట్టణ నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్ , భరత్, విజయ్, బంటి, తో పాటు నిర్మల్ జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు

# రిమ్స్ క్రిటికల్ కేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎమ్మెల్యేలు - ఎంపీ నగేష్ - మంత్రి జూపల్లి - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నేరడిగొండ డిసెంబర్ 26(నిజం న్యూస్, ప్రతినిధి) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్ ను ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరియు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి పాల్గొని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ. 23.75 కోట్లతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రిటికల్ కేర్ నిర్మాణం కొరకు రూ. 17 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. విద్య వైద్యం కోసం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు.అదేవిధంగా నియోజకవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తూ.. ఇచ్చోడ పి హెచ్ సి సెంటర్ ను సి హెచ్ సి గా మార్చాలి. బోథ్ ఆసుపత్రిలో చిల్డ్రన్స్



మరియు గైనకాలజిస్ట్ డాక్టర్లను తక్షణమే నియమించాలని అన్నారు, మరియు సిరికొండ ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిన డాక్టర్ల నియామకం జరగలేదని తక్షణమే డాక్టర్ల నియామకం చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రతీ నియోజకవర్గంలోని 10 మండల కేంద్రాల్లో అంబులెన్స్ లా నియామకం చేపట్టాలి. ఇచ్చోడ మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

# ఆలయ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు

**- నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



డిసెంబర్ 26( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని రామారావు బాగ్ కాలనీలో 25 లక్షల నిధులతో అనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు బీజేఎల్పి నేత నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల రామనాథ్ మెడిసిమ్మె రాజు ముత్యంరెడ్డి పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి ఆకుల కార్తీక్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ మాజీ కౌన్సిలర్లు పద్మాకర్ బిట్లింగ్ నవీన్ నరేందర్ భూపతి రెడ్డి పట్టణ నాయకులు శ్రీరామోజు నరేష్ అల్లం భాస్కర్ గిల్లి విజయ్ తో పాటు మహాలక్ష్మి టెంపుల్ మాజీ చైర్మన్ తోట సురేందర్ చిరంజీవి మురళి భరత్ తో పాటు పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు గల్లీ వాసులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల వల్ల నిర్మాణం ఆగిపోయిందని ఎమ్మెల్యే ఆరోపిస్తూ ఆంజనేయ స్వామి మందిరమును పునర్ నిర్మిస్తామని 25 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అదేవిధంగా స్థానికంగా ఉన్న నిర్మల్ ప్రియదర్శిని నగర్ లో ఆలయ అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించారు ఈ పనుల కొరకు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రియదర్శిని నగర్ లో హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు కార్యకర్తలు స్థానిక ప్రజలు అభినందనలు ఎమ్మెల్యేకు తెలిపారు

# 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న కమ్యూనిస్టు పార్టీ

**- భారతదేశంలో బలమైన ఐక్య కమ్యూనిస్టు పార్టీ నీ మరింత బలోపేతం చేయడానికి పోరాడుదాం**



డిసెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా, ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ.భారతదేశంలో శ్రామిక పీడిత వర్గాల విముక్తి కోసం సోషలిజం స్థాపన లక్ష్యంతో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ20 25 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కే రాజన్న. జిల్లా జెండా ఎగరవేశారు .ఈ సందర్భంగా కే రాజన్న మాట్లాడుతూ నూరేళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్ర ఎన్నో వీరోచిత పోరాటాలతో అలుపెరగని సైద్ధాంతికపోరాటాలతో నిండి ఉంది. 19 25 డిసెంబర్ 26 నుండి 28 వరకు ఉత్తరప్రదేశ్ లోని కార్పూర్ లో జరిగిన మహాసభలలో దాదాపు 500 మంది ప్రతినిధులు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీని లాంఛనంగా స్థాపించారు. ఈ సభలో పార్టీ కేంద్ర కార్యాలయం బొంబాయిలో ఉండాలని నిర్ణయించి సింగార వేలు ను అధ్యక్షుడుగా ఆజాద్ సాహితి ఉపాధ్యక్షుడిగా ఎస్.విఘాటి జానకీ ప్రసాద్ హెూటల్లు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. బొంబాయి కలకత్తా కాన్పూర్ మద్రాస్ లాహెూర్ లను ప్రొవిసియల్ కేంద్రాలుగా చేశారు. అయితే అంతకంటే ముందే 1920 అక్టోబర్ 17న తస్కెంట్లో ఎం ఎన్ రాయి బృందం లెనిన్ తో చర్చించి అనంతరం పార్టీ ఏర్పాటు ప్రకటించినప్పటికీ అది కొన్ని రహస్య కార్యకలాపాలకే పరిమితమైంది. ఆగ్లేయ ప్రభుత్వం 1924 లోనే కమ్యూనిస్టు బావ జాలంపై కాన్పూర్ కుట్ర కేసు బరాయించిన నేపథ్యంలో బహిరంగంగా ప్రజల్లో పని చేయాలని పార్టీ నిర్ణయించుకుంది.బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని విముక్తి చేయడం ఉత్పత్తి సాధనాలు సమాజానికి చెందేలా కార్మిక కర్షక రిపబ్లిక్ ను స్థాపించడం పార్టీ ప్రధాన ఆశయంగా ప్రకటించుకుంది. స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు. పెషావర్ మీరట్ కుట్ర కేసుల వంటి కఠిన నిర్బంధాలను బ్రిటిష్ వలసవాదుల నిషేధాన్ని ఎదుర్కొంటూనే ఉద్యమాన్ని నడిపారు. ముఖ్యంగా నిజాం నిరంకుశత్వం కు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటం తేబాగా బెంగాల్, వర్లి మహారాష్ట్ర, పునర్నిర్మాణ వాయిలార్ కేరళ పోరాటాలుభారత చరిత్రలో చెరగని ముద్ర వేశాయి.ఈ వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమం అనుభవం నక్సల్బరీ శ్రీకాకుళ గోదావరి లోయ దండకారణ్య తదితర ఉద్యమాలను అనుభవం మనకు త్యాగాల దారినే కాదు, ఎన్నెన్నో గుణపాటాలను, వైఫల్యాలను పార్శ్వాలను అందించింది, ఈ అనుభవంతో భారత దేశంలో బలమైన ఐక్య విప్లవ కమ్యూనిస్టు పార్టీని సరైన సైదాంతిక రాజకీయ పునాదుల మీద నిర్మించడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కె లక్ష్మి. జిల్లా నాయకులు జి గంగామణి. టి యు సి ఐ జిల్లా నాయకులు రాజేందర్. లక్ష్మణ్, రవి. మారుతి .లక్ష్మీ. విజయ. లలిత. త్రైసిన్. రుక్మిణి. తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బీఆర్ఎస్ నూతన సర్పంచుల సన్మాన సభ



డిసెంబర్ 26 గుడిహత్నూర్ తలమడుగు (నిజం చెపుతాం ప్రతినిధి) తలమడుగు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా మండలంలోని బరంపూర్ గ్రామంలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. పండుగలా మొదలైన నూతన సర్పంచుల సన్మాన సభ పట్ల బరంపూర్ గ్రామం మెరిసిపోయిందిఅట్టహాసంగా మొదలైన సన్మాన కార్యక్రమంలో ముందుగా 69 సంవత్సరాల తర్వాత జరిగిన బరంపూర్ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి మెస్రం దేవురావు ని, గ్రామ పంచాయతీ లో సన్మానించి సర్పంచ్ సీటులో కూర్చోబెట్టి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని, ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలన్నారు. 69 సంవత్సరాల తర్వాత బరంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు అంటే గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ నీ కోరుకుంటున్నారని అర్థమని అన్నారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసింది కేసీఆర్ గారి బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రజలకు తెలుసన్నారు. రాష్ట్రం రాకముందు మండలంలో తాగునీటి కష్టాలు ఉండేవని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక భగీరథుడు గా మిషన్ భగీరథ పేరు పెట్టి నీరు అందించారన్నారు. కేసీఆర్ ఏం చేశారు అని అడిగే వారు భాగ్యనగరం వెళ్లిన, బరంపూర్ వెళ్లిన కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తన సొంత ఖర్చులతో సాయిబాబా ఆలయ నిర్మాణం

**-రాగం నాగేందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్నటువంటి సాయిబాబా ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆర్జికే లోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాత మరియు లలిత పారాయణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి, రాఘవేంద్ర శర్మ పంతులు, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కుమార్, సురేష్, భాగ్యలక్ష్మి, కుమారి, కళ్యాణి, జయమ్మ, సుధారాణి, రోజరాణి, గౌసియా, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం

**- ముఖ్య అతిథిగా అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపేల్లి కృష్ణారావు**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల సన్మాన కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణ రావు తో కలిసి మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. ముందుగా సర్పంచ్ గా గెలుపొందిన వారికీ సన్మాన కార్యక్రమం సాగింది. అనంతరం శుక్రవారం సోయం బాపూరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల దగ్గర ధన బలంలేకపోయినప్పటికీ, ప్రత్యర్థుల దగ్గర కోట్లు ఉన్నప్పటికీ వారి దగ్గర ఉన్న కొంత మొత్తం సొంత డబ్బులు పెట్టి గెలుపొందరన్నారు.వారు ప్రచారనికి వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, ఇంచార్జ్ మంత్రి జూపల్లి పై భరోసాతో గ్రామాల్లో అభవృద్ధి పనులు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చి, సర్పంచ్ లను గెలుపుంచుకున్నమ్మన్నారు. ఇప్పుడు మేము ఇచ్చిన హామీలను నెరవేర్చే భాద్యత మీ పై ఉందని ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి సర్పంచ్ కు మంత్రి తమతో మాట్లాడి సమస్యలు చెప్పే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఉర్దూ అకాడమీ చెర్మన్ తహర్ బిన్ అందన్, ఎమ్మెల్లే బొజ్జు పటేల్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్లే లు ఆత్రం సక్కు, రాథోడ్ బాపూరావు, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్,గ్రంథాలయ చెర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆత్రం సుగుణ, శ్యామ్ నాయక్, భోజ రెడ్డి, సాజిద్ ఖాన్, గండ్రత్ సుజాత, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, సేద్మకి ఆనంద్ రావు, కోటేశ్వర్, జలై జాకు, అసిఫ్ ఖాన్, లక్ష్మణ్, రాజు యాదవ్, శ్రీలేఖ, ఆడే శిల, మోతిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బీఆర్ఎస్ నూతన సర్పంచుల సన్మాన సభ





**- పండుగలా మెరిసిన బరంపూర్ గ్రామం**
**- బరంపూర్ ప్రజల ఐక్యతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి**
**- 14 నూతన సర్పంచులను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

అదిలాబాద్ డిసెంబర్ 26(నిజం చెపుతాం): అదిలాబాద్ తలమడుగు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా మండలంలోని బరంపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. పండుగలా మొదలైన నూతన సర్పంచుల సన్మాన సభ పట్ల బరంపూర్ గ్రామంమెరిసిపోయింది.అట్టహాసంగా మొదలైన సన్మాన కార్యక్రమంలో ముందుగా 69 సంవత్సరాల తర్వాత జరిగిన బరంపూర్ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థి మెస్రం దేవురావు గారిని మరియు ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి ని గ్రామ పంచాయతీ లో సన్మానించి సర్పంచ్ సీటులో కూర్చోబెట్టి అభినందించారు.అనంతరం మండలంలోని తలమడుగు – ఎలుగు చంటిసుంకిడి – నర్సమ్మ ప్రకాషో డాద్ – ఎముల ప్రియాంక లక్ష్మ రెడ్డికుచులపూర్ – మోడెపు వెంకన్నచర్లపల్లి – ఆత్రం అంజనీ బాయి అశోక్,లక్ష్మీపూర్ – తొడసం రాధ మనోహర్,అర్లి – నారు లక్ష్మీఉమ్రి – మెస్రం సావిత్రబాయి మనోహర్,పల్సి బి – నైతం లక్ష్మణ్పల్సి బి తాండ – జాదవ్ ఆర్తి ప్రభునందిగామ – మెస్రం భీంరావ్,డోర్లి – గోడం పూజ రవి, దేవపూర్ – పోరండ్ల సంతోష్ లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని, ఎలాంటి సమస్యలు ఉన్నాతెలియజేయాలన్నారు. 69 సంవత్సరాల తర్వాత బరంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచారు అంటే గ్రామాల్లో ప్రజలు కేసీఆర్ గారిని కోరుకుంటున్నారని అర్థమని అన్నారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసింది కేసీఆర్ గారి బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రజలకు తెలుసన్నారు. రాష్ట్రం రాకముందు మండలంలో తాగునీటి కష్టాలు ఉండేవని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక భగీరథుడు గా మిషన్ భగీరథ పేరు పెట్టి నీరు అందించారన్నారు. కేసీఆర్ ఏం చేశారు అని అడిగే వారు భాగ్యనగరం వెళ్లిన, బరంపూర్ వెళ్లిన కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిమ్స్ క్రిటికల్ కేర్ ప్రారంభోత్సవం

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**
**- ఇచ్చొడ పిహెచ్సి సెంటర్ ను సిహెచ్సి చేయాలి**
**- బోథ్ ఆసుపత్రిలో చిల్డ్రన్స్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్లను నియమించాలి**
**- నియోజకవర్గంలోని 10 మండలాలకు అంబులెన్స్ ల ఏర్పాటు**



ఇచ్చోడ డిసెంబర్ 26(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల రిమ్స్ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్ ను ముఖ్యఅతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరియు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి పాల్గొని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,రూ. 23.75 కోట్లతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రిటికల్ కేర్ నిర్మాణం కొరకు రూ. 17 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. విద్య వైద్యం కోసం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు.అదేవిధంగా నియోజకవర్గ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తూ.. ఇచ్చొడ పి హెచ్ సి సెంటర్ ను సి హెచ్ సి గా మార్చాలి. బోథ్ ఆసుపత్రిలో చిల్డ్రన్స్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్లను తక్షణమే నియమించాలని అన్నారు, మరియు సిరికొండ ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయిన డాక్టర్ల నియామకం జరగలేదని తక్షణమే డాక్టర్ల నియామకం చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రతీ నియోజకవర్గంలోని 10 మండల కేంద్రాల్లో అంబులెన్స్ లా నియామకం చేపట్టాలి. ఇచ్చొడ మండల కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

# సలహాదారుడికి జన్మదిన శుభాకాంక్షలు.

**-అనిల్ కుమార్ యాదవ్.**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పాలన ప్రజా ఆమోదం పొందుతూ, అభివృద్ధి సంక్షేమం ముందుకు తీసుకెళ్లడంలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకమని శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్టీసీ బస్ డీ కొనడంతో ఓ వ్యక్తి మృతి



సోమాజిగూడ, డిసెంబర్ 26(నిజం చెప్తాం): ఆర్టీసీ బస్ డీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సూరారం కి చెందిన యెర్రా ఈశ్వర్ రావు (42) జూబ్లీహిల్స్ లోని నాని టిఫిన్ సెంటర్లో టిఫిన్ మాస్టర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం పని నిమిత్తం, జూబ్లీహిల్స్ వెంకటగిరి, మెట్రో పిల్లర్ నెం 1581 వద్ద, జూబ్లీ వన్ భవనం సమీపంలో రాణిగంజ్ బస్ డిపో కి చెందిన డ్రైవర్ ఎస్ రాంబాబు (ప్రైవేట్ డ్రైవర్), ఆర్టీసి బస్సును అతివేగంగా నడపడం ద్వారా అటుగా వెళ్తున్న యెర్రా ఈశ్వర్ రావు (42) ను ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, అనంతరం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారని తెలిపారు.

# పోట్లా నరేందర్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో చేరికపై విస్తృతంగా చర్చించారు

**-మారబోయిన రవి యాదవ్.**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ రోజు కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు అన్నను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకుడు పోట్లా నరేందర్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో చేరికపై విస్తృతంగా చర్చించారు. రవి యాదవ్ నాయకత్వంలో జరుగుతున్న పార్టీ బలోపేత కార్యక్రమాలు, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలపై ఆకర్షితులై పలువురు నాయకులు పార్టీలో చేరుతున్న విషయాలపై చర్చ జరిగింది.రవి యాదవ్ అధ్వర్యంలో ముందుకు సాగాలి అని మాధవరం కృష్ణారావుకు సూచించారు, ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కీలకంగా స్పందిస్తూ,“శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేయాలనుకునే వారు ఎవరైనా ముందుగా మారబోయిన రవి యాదవ్ ని కలిసి మాట్లాడిన తరువాతే కార్యకలాపాలు ప్రారంభించాలి. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు” అని స్పష్టంగా తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఐక్యంగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని ఈ సమావేశంలో స్పష్టమైంది.

# త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి సర్పంచ్ ల సమస్యలు తీసుకు వస్తాం : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్ ల సంఘం



సోమాజిగూడ, డిసెంబర్ 26(నిజం చెప్తాం): తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి, పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ల కు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సౌధాని భూమన్న యాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించి నందుకు ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి అభినందనలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ మేజర్ గ్రామ పంచాయతీ కి పది లక్షలు, చిన్న గ్రామపంచాయతీకి ఐదు లక్షలు ఇవ్వడాన్ని స్వాగతించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు పంచాయతీల అభివృద్ధి కోసం కృషి చెయ్యాలని కోరారు. త్వరలోనే గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ లు, పాలక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లోపల్లి శ్రీనివాస్ రావు, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ యాదవ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి కి మంత్రిని ఆహ్వానించిన ఆలయ నిర్వహకులు..



గండిపేట్, 26 డిసెంబర్ (నిజం చెబుతాం): నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని జియగూడ లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ఆలయ నిర్వాహకులు మంత్రి శ్రీధర్ బాబు తో పాటు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఇచ్చి సన్మానించారు. దీంతోపాటు ఆలయ చైర్మన్ ఎస్టీ చారి టెంపుల్ అధ్యక్షులు ఎస్ బద్రి మహారాజ్ ఏర్పాట్లు ను తెలియజేశారు. కుటుంబ సమేత గా వచ్చి స్వామివారి సేవలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకొని జియాగూడలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ఇప్పటికే అందంగా ముస్తాబయిందని తెలిపారు. అంతేకాకుండా విదేశాల నుంచి వచ్చిన రంగురంగుల పూలతో పాటు విద్యుత్ అలంకరణ ఉంటుందని తెలిపారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి మూడు రోజులపాటు సుమారు మూడు లక్షల మంది పైన భక్తులు ఆలయంలోని వైకుంటపురంలో వైకుంఠనాధుని దర్శించుకుంటారని వారు తెలిపారు. ఆహ్వానించిన వారిలో స్థానిక కార్పొరేటర్లు శంకర్ యాదవ్, దర్శన్, లాల్ సింగ్, కృష్ణ శశికళ స్థానిక నాయకులు సందీప్ లాల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# గొర్రెల,మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య.**





మాడ్గుల డిసెంబర్ 26(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో శుక్రవారం పశువైద్యశాలలో గొర్రెలు,మేకలలో నట్టలను నివారించేందుకు డివార్మింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య హాజరై డాక్టర్ వి.శంకర్ యాదవ్ తో కలిసి గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణ కార్యక్రమాన్ని ఇర్విన్ గ్రామపంచాయతీలోని గొర్రెలు,మేకల ఉన్న ప్రతి పెంపక దారులు సద్వినియోగం చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డ్ మెంబర్లను పశు వైద్యశాల డాక్టర్ శంకర్ యాదవ్,జెవివో రాజరాములు,గోపాల మిత్రలు అంజయ్య,వెంకటయ్య,రమేష్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య,పల్లెటి వెంకటయ్య,బొడ్డు శంకర్ వార్డ్ మెంబర్లు పల్లెటి రాములు,బావండ్లపల్లి నరేష్, ప్రవీణ్, కొండల్ యాదవ్, మహేష్ గొర్రెలు,మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి కేటీఆర్ సమక్షంలో భారీ చేరికలు.





శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ రోజు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అనిల్ రెడ్డి, కేటీఆర్ సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కుకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డికి గులాబీ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఆయనతో పాటు వేలాది మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ శంభిపూర్ రాజు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమటి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, వల్ల హరీష్ రావు, కొండాపూర్ డివిజన్ నాయకుడు అల్లావుద్దీన్ పటేల్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గత కొన్ని రోజులుగా వాడుతున్న అసభ్యకర భాష మరియు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు నోటిని అదుపులో పెట్టుకోవాలని సూచించారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో కూడా చెప్పడం లేదని విమర్శించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కూర్చోవడం లేదని అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 99 సీట్లు గెలిచామని మాధవరం గుర్తుచేశారు. బీఆర్ఎస్ సింగిల్‌గా జీహెచ్ఎంసీ మేయర్ పీఠాన్ని స్వాధీనం చేసుకుందని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలను కాపాడుకున్నవాడే నాయకుడు అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమం లో సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మజీద్, సంతోష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కార్యక్రతలు పెద్ద సంఖ్యల పాల్గొన్నారు.

# గురువుల ఆశీర్వాదం తీసుకున్న నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్లు..



షాద్ నగర్ డిసెంబర్ 26 (నిజం చెపుతాం)బీ ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచులుగా ఉపసర్పంచులుగా ఇతర హోదాలలో గెలుపొందిన తన కళాశాలలో చదువుకున్న శిష్యులను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరుణాకర్. ఈ సందర్భంగా వారికి సూచనలు చేసిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ బాదేపల్లి సిద్ధార్థ. తరగతి గదిలో బోధనలు నేర్పిన గురువు ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరుణాకర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు డిప్యూటీ సర్పంచులను తన ఇంటికి రప్పించుకొని ఆదిత్యం ఇచ్చి వారిని సన్మానించి గ్రామ సర్పంచులు గా ఎన్నికైన మీరు గ్రామంలో కుల మత వర్గ బేధం లేకుండా అందరినీ సమాన దృష్టితో, ప్రజా సేవతో గ్రామంలోని సమస్యలు తీర్చి, గ్రామంలోని యువతను, మహిళలు మరియు వృద్ధులను వారిపై ప్రత్యేక దృష్టి వహించి సమస్యలు పరిష్కరించాలని. గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనల దిశగా అవకాశం కల్పించి ప్రోత్సహించాలని, గ్రామంలో తాగునీరు సాగునీరు పారిశుధ్య వ్యవస్థను అందుబాటులో ఉంచాలని, గ్రామీణ విద్యను పటిష్ట పరచాలని, గ్రామంలో బెల్ట్ షాపులను బందు చేయించాలని, చెడు దారిలో వెళ్తున్న యువతను సన్మార్గంలో నడిపించాలని. నేటి సమాజానికి అనుకూలంగా సాంకేతికపరమైన అవసరాలు ఏమైనా వాటిని సమకూర్చుకోవాలని మరుదప ఎలక్షన్ల వరకు మంచి పేరు తెచ్చుకోవాలని ప్రజల ప్రేమాభిమానాలతో గెలవాలని, మద్యము బిర్యాని పైసలకు ప్రజలను బానిసలను కాకుండా అభివృద్ధికి పట్టం కట్టే వారిగా వారిని తీర్చిదిద్దాలని, మానవసేవయే మాధవ సేవగా భావించి మీ యొక్క విధులను నిర్వహించాలని గురువుగా ఉపదేశం చేశారు. సన్మాన గ్రహీతలు సర్పంచులుమూడవ శ్రీను నాయక్, సర్పంచ్( దేవుని బండ తండా). నరేష్ రానా, సర్పంచ్ ( చింతగూడెం), గోపాల్ రెడ్డి, సర్పంచ్ (అయ్యావారిపల్లి),లలిత మల్లేష్ ,సర్పంచ్ (దేవునిపల్లి), పావని శివ మొగిలి, సర్పంచ్( చెగిరెడ్డి ఘనపూర్),వేణు సర్పంచ్( వీరన్న పల్లి -బాలనగర్), ఉప సర్పంచ్లు అమీర్ ఉపసర్పంచ్( నిడద వెల్లి).బాదావత్ శ్యామ్ లాల్ ఉప సర్పంచ్( దేవుని బండ తండా)శ్రీను నాయక్ ఉప సర్పంచ్ ( తూర్పు గడ్డ తండా), రాజు నాయక్ ఉప సర్పంచ్( గిరాయి గుట్ట తండా), ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బూర్గుల రఘు, రాము గోర్ల, పోమాల పద్మారావు తదితరులు ఉన్నారు

# లిసంక్రాంతి క్రికెట్ సందడి షురూ




కేశంపేట డిసెంబర్ 26 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో ఈ సంక్రాంతి కి నిర్వహించే ఐపీఎల్ సీజన్ 05 క్రికెట్ జట్టు ఆటగాళ్ళ ఎంపిక చేయడం జరిగింది, ఈకార్యక్రమం విజయవంతం చేయడానికి గ్రామాంలో సరైన ఆటగాళ్ళ ను వేలం పాట ద్వారా ఎంచుకోవడం జరిగింది,ఈ కార్యక్రమానికి సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులు ఇతర గ్రామస్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ఉత్సాహ పరుచగలరని కోరారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ కావలి సువర్ణ చిన్న నరసింహులు, గ్రామ డిప్యూటీ సర్పంచ్ కాట్రావత్ రమేష్ నాయక్ ఫస్ట్ ప్రైజ్ సెకండ్ ప్రైజ్ ఇచ్చి యువకులను ఉత్తేజపరచడానికి ముందుకు రావడం జరిగింది,ఈ కార్యక్రమంలో జె. నరసింహులు,ఎమ్. సురేందర్, దన్నె. శేఖర్, సి.రాఘవేందర్, ఎమ్.రవి, బి.క్రిష్ణ, సి. శివ, సి. మల్లేష్, సి. రాజ్ కుమార్, కె. రమేష్, ఆదిత్య, కె.నరేష్, కె. శివకుమార్, కె.కుమార్ తదితరులుపాల్గొన్నారు.

# రైతు సంఘం, సిఐటీయు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘుల పిలుపు

హుజూర్ నగర్ డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి, 2025 పేరుతో 197 బిల్లును తెచ్చారని ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండంగా తయారు అవుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి శుక్రవారం హుజూర్నగర్ మండల కేంద్రంలో ఉపాధి కూలీలతో కలిసి కొత్త బిల్లు కాపీలను దగ్ధం చేసి ఆయన మాట్లాడుతూ .మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్ 2047 లో భాగం చేస్తూ గ్యారంటీ రోజగార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) వి.బీ రామ్ జి2025 బిల్లు తెచ్చారని అన్నారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎందుకు రద్దు చెయ్యబోతున్నారని..? ఈ చట్టం ఉపయోగం లేదు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం మెరుగు పరిచే చర్యలు ఏమిటి అని వారు మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కొత్త బిల్లు ఉన్న ఉపాధిని లేకుండా చేస్తున్నదని, పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్టు చెప్పి 60 రోజులు పని నిషేధం విధించారని, వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుండి జూన్ 20 వరకు 75% కు పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అంటే వ్యవసాయ పనులు పెద్దగా లేని సమయంలో రైతులకు ఎమ్మెస్ పి,పంట పెట్టుబడి నుండి తప్పించు కోవటానికి కదా అన్నారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి. బ్రహ్మం సిఐటీయు కార్యదర్శి శ్రీలం, శీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన, హుస్సేన్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల మురళి రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు పాశం వీరబాబు జిఎంపిఎస్ జిల్లా నాయకుడు పాశ%శీ%, వెంకటనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ ,ఖాసిం సిఐటీయు నాయకులు ఇంటి తిరపయ్య రైతు సంఘం నాయకులు షేక్, సైదా మాడూరి, నరసింహ చారి పంగ ఎంకటి మేగడ, రాములు రేపాకుల వీరస్వామి అన్నమనేని, మాధవరావు సీకూరు ,తిరపయ్య దుగ్గి, వేణు కొరివి ,రాజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# ఉచితంగా మేకలకు గొర్రె పిల్లలకు నట్టల మందు పంపిణీ.

**- సర్పంచ్ బానోతు మంగమ్మ ప్రారంభించారు.**



నేరేడుచర్ల, డిసెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్:దీ 26.12.2025 నాడు పశుసంవర్ధక శాఖ, నేరేడుచర్ల మండలం , పుల్లంబండ తండ వారి ఆధ్వర్యంలో పశువైద్యాధికారి డా.జె. నరేష్ పర్యవేక్షణలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమం పుల్లంబండ తండ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి బానోతు మంగమ్మ గారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో 280 గొర్రెలకు, 190 మేకలకు నట్టలనివారణ మందులను త్రాపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని గొర్రల, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గారు కోరారు.ఈ కార్యక్రమములో గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నవారు

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న సర్పంచ్




**- బాణావత్ పద్మ మహేందర్...**

మాడ్గుల, డిసెంబర్ 26(నిజం చెపుతాం): స్థానిక సంస్థల ఎన్నికలలో తండావాసులకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తానని పలుగుతండ సర్పంచ్ బానావత్ పద్మ మహేందర్ అన్నారు.ఈ మేరకు నూతన పాలకవర్గ సభ్యుల సహకారంతో పంతు,జటావత్ పాండు, మేరావత్ స్రవంతిల సమక్షంలో ఆర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ గుడి నుండి పడమటి తండా, జంగవల్యా తండా వరకు రోడ్డుకి ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించడనికి చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్కపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి పాల్గొని రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల తొలగింపు కార్యక్రమానికి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి జెసిబి సహాయంతో పనులు ప్రారంభించామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మేరావత్ కిషన్ సింగ్ నాయక్,మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేరావత్ రమేష్ నాయక్, పలుగుతాండ గ్రామ పెద్దలు మేరావత్ గోప్యా నాయక్, నేనావత్ చాందు నాయక్, జటావత్ రాజు నాయక్, జటావత్ చందు నాయక్, మేరావత్ రాహుల్ నాయక్, పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.అలాగే పలుగుతండ గ్రామపంచాయతీ లో సర్పంచ్ బాణావత్ పద్మ మహేందర్ గారి ఆధ్వర్యంలో పలుగుతండలోని మహిళలకు ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరాల పంపిణీ చేపట్టారు.

# పీజీ కోర్సులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్-సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కరాటక

సోమాజిగూడ, డిసెంబర్ 26(నిజం చెప్తాం): దేశంలో అన్ని యూనివర్సిటీలు కలిసి నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు డిసెంబర్ 14న నోటిఫికేషన్ వెలువడిందని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కరా టక ప్రొఫెసర్ లింగమూర్తి తెలియజేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీజీ కోర్సులకు గాను వెలువడిన ఈ ఎంట్రన్స్ టెస్ట్ కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది అన్నారు.తెలుగు విద్యార్థులకు అతి చేరువలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కరా టకను ఎంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దేశంలోనే అత్యంత ఉన్నత స్థాయి ప్రమాణాలతో యూనివర్సిటీ నిర్వహించబడుతుంది అని అతి తక్కువ ఫీజులతో పేద విద్యార్థులకు అందుబాటులో ఈ యూనివర్సిటీని తీర్చిదిద్దామన్నారు. ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తుకు గాను చివరి తేదీ జనవరి 14,రాత్రి 11:50 వరకు సమయం



కేటాయించారని అన్నారు. ఈ ఎంట్రన్స్ కు గాను %వఋఋఎం.థ్ఞ.అఱఎ. అఱ/ఎబవ్-జూస్త్ర% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు సురేష్ ఎనుగంటి, ఆంజనేయులు,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్చలేక బోర్ స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

వంగూరుడిసెంబర్26(నిజంచెబుతాం) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామపంచాయతీ బోరు స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంకునారమ్మ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలలో ఒకటవ ,రెండవ వార్డులలో నీటి సమస్యను తీర్చి, అదేవిధంగా గ్రామపంచాయతీ ఉన్న ఏకైక బోరు స్టార్టర్ ప్రాబ్లం ఉండడంతో వాటి సమస్యను కూడా పరిష్కరించారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చూసి కొందరు దుర్మార్గులు బోర్ స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లైన్మెన్ సంఘటన స్థలం చేరుకొని ఇది షార్ట్ సర్క్యూట్ కు వల్ల జరగలేదని కావాలని ఎవరు చేశారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సంఘటన స్థలానికి పోలీసులు కూడా



చేరుకొని విచారణ చేపట్టారు. కార్యక్రమంలో అంకు సురేందర్, వార్డ్ మెంబర్ మీసాల శివ, తాడెం రేణుక శివ రాజు రావు, సల్వాది గోపాల్ ,సల్వాది అశోక్, రవీందర్, నిజాముద్దీన్, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# మోటమర్రి, రాయన్నపేట గ్రామాలలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం

**- మండల పశు వైద్యాధికారి అన్వేష్**

బోనకల్ డిసెంబర్ 26 నిజం చెపుతాం మండల పరిధిలోని మోటమర్రి, రాయన్నపేట,గ్రామాలలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యసిబ్బంది చేత ఉచిత నట్టల నివారణ మందు ప్రతి గొర్రెలు,మేకలకు ఉచితంగా వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి అన్వేష్ తెలిపారు. ఈ ఉచిత నత్తల మందుల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు, మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్, మండల పశువైద్యాధికారి అన్వేష్ , పశు




వైద్య సిబ్బంది నాగేంద్ర, వెంకటనారాయణ గోపాలమిత్ర నాగేశ్వరరావు, పశుమిత్ర త్రివేణి, క ృష వేణి,పాల్గొన్నారు.

# కల్తీ మద్యం కేసులో కీలక మలుప్పు.. ఐదుగురు నిందితుల విచారణకు కోర్టు గ్రీన్ సిగ్నల్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం స ృష్టించిన నకిలీ మద్యం కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులోని ఐదుగురు ప్రధాన నిందితులను మూడు రోజుల కస్టడీకి ఇస్తూ తంబళ్లపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఎక్సైజ్ పోలీసులు ఈరోజు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# వెంగన పాలెం సర్పంచును సన్మానించిన జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సభ్యులు

నిజం న్యూస్ డిసెంబర్ 26 (నియోజకవర్గ రిపోర్టర్ రాము) మండల పరిధిలో వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ అంగోత్ రామారావు గారిని ఈరోజు మర్యాద పూర్వకంగా ప్రెస్ క్లబ్ దగ్గరకు పిలిచి గౌరవంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలను తెలియజేసిన జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడు వీరు నాయక్, ఉపాధ్యక్షులు గోపి నాయుడు, కార్యదర్శి రమేష్,మరియు తోటి గౌరవ సభ్యులు సురేంద్ర, భూరం రమేష్,రాము, తంబర్ల నరసింహారావు, కాంచపోగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల తీర్పుతో కాంగ్రెస్ దూసుకుపోతూ ఘన విజయం





**- సేవాభావంతో ముందడుగు**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆళ్లపల్లి బీ డిసెంబర్ 26 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం ప్రజల నమ్మకానికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబంగా నిలిచింది. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు అధికారానికి కాకుండా నిజాయితీకి, ప్రజల పక్షాన నిలిచే రాజకీయానికి ఇచ్చిన మద్దతుగా మారింది. ఈ విజయం సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ గెలుపు ఒక్క నాయకుడి విజయం మాత్రమే కాదని, ప్రతి కార్యకర్త చేసిన పోరాటానికి, ప్రతి ఓటరు వ్యక్తం చేసిన ఆశకు ప్రతిరూపమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా వినే రాజకీయమే కాంగ్రెస్ పార్టీ బలమని, ప్రజలతో కలిసి నడిచే విధానమే తమ మార్గమని పేర్కొన్నారు.ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో పినపాక నియోజకవర్గ అభివ ృద్ధి, ప్రజాసేవ, సంక్షేమ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ పాత్ర మరింత స్పష్టంగా కనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఐక్యత, నాయకుల అంకితభావం, ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ పినపాకలో మరింత బలంగా నిలబడి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఈ అభినందన సభ ఘనంగా చాటింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య, సభ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, మహిళ అధ్యక్షురాలు గలిగ సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ మండల కో-ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వెంగణపలెం నూతన సర్పంచును సన్మానించిన జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సభ్యులు

నిజం న్యూస్ డిసెంబర్ 26 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)జూలూరుపాడు మండలం మెయిన్ సెంటర్ వెంగన్నపాలెం గ్రామపంచాయతీకి పంచాయతీ ప్రజల చేత స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన ఆంగోత్ రామారావును జూలూరుపాడు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ రామారావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను సర్పంచ్గా ఎన్నుకున్న వెంగన్నపాలెం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు క్లబ్ అధ్యక్షుడు వీరు నాయక్ ఉపాధ్యక్షుడు గోపి నాయుడు కార్యదర్శి భానుతు రమేష్ ధరావత్



రాము తంబర్ల నరసింహారావు వై సురేంద్ర బోరం రమేష్ కంచి పోగుల నరసింహారావు బూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**- మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు పీరనాకి నవీన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు, డిసెంబర్ 26 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై టీడీపీ నాయకులు వట్టం నారాయణ చేసిన అమర్యాదపూర్వక వ్యాఖ్యలను మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో దిగజారుడు తనానికి పాల్పడుతోంది టీడీపీ నాయకులేనని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ తీరుపై నిప్పులు చెరిగారు.పొత్తుల పేరుతో ప్రజలను మోసం చేశారు రాష్ట్ర నాయకులు అని చెప్పుకునే మీకు, కనీసం అధిష్టానం అనుమతి లేకుండానే పొత్తు ఉందని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని నవీన్ విమర్శించారు. కరపత్రాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన మీ కుట్రలను పసిగట్టే, ప్రజలు ఓటు రూపంలో మీకు తగిన బుద్ధి చెప్పారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పేరు వాడటం నీచమైన చర్య"మీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ పేరు వాడకుండా, మీకు మద్దతు ఇచ్చిన వారి పేర్లతో ప్రచారం చేసుకోవాలి. కానీ, ముఖ్యమంత్రి, మంత్రుల పేర్లను మరియు కాంగ్రెస్ పార్టీ పాటలను వాడుకోవడం మీ నీచ రాజకీయాలకు నిదర్శనం" అని నవీన్ మండిపడ్డారు.మాట తప్పని నేత పాయం వెంకటేశ్వర్లు పొత్తుల విషయంలో ఎమ్మెల్యే చర్చలు జరిపిన మాట వాస్తవమేనని, కొన్ని స్థానాలు ఇస్తామని చెప్పినా.. మీరు మొండి పట్టుదలతో ప్రతిపక్షాలతో చేతులు కలిపి అనైతిక రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఇచ్చిన మాట మీద నిలబడే దమ్మున్న నాయకుడు పాయం వెంకటేశ్వర్లు అని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు లేనట్లు మాట్లాడటం మీ అవివేకమని హితవు పలికారు. పిరనాకి నవీన్ మాట్లాడుతూ"మా అభిమాన నాయకుడు, ప్రజాప్రతినిధి అయిన ఎమ్మెల్యే పై నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. ఇకపై దురుసుగా ప్రవర్తించినా,అవమానించాలని చూసినా కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. ఖబర్దార్!" అని నవీన్ హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు

హుజూర్ నగర్ డిసెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై వెళు న్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయిస్థానికుల కథనం ప్రకారం నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో మెస్‌లో వంట మాస్టర్‌గా పనిచేస్తున్న హుస్సేన్ పని ముగించుకుని బైక్‌పై తన స్వగ్రామం హుజూర్నగర్ మండలం లింగగిరికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండల కేంద్రంలో హుజూర్నగర్ నుంచి నాగార్జున సిమెంట్ వైపు వెళ్తున్న లారీ బైక్‌ను ఢీకొనడంతో హుస్సేన్‌కు తీవ్ర గాయాలు




అయ్యాయిప్రమాద సమయంలో అదే మార్గంలో విధుల నిమిత్తం మట్టపల్లి రోడ్డువైపు వెళ్తున్న సీఐ చరమంద రాజు లారీ వెనుకనే ఉండటంతో వెంటనే స్పందించారు. గాయపడిన వ్యక్తిని తక్షణమే 108 అంబులెన్స్ ద్వారా హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారుసమయోచితంగా స్పందించి మానవత్వాన్ని చాటుకున్న సీఐ చరమంద రాజును స్థానికులు ప్రజలు అభినందించారు

# కాంగ్రెస్ పార్టీ లోకి బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు.

యాచారం డిసెంబర్ 26 , నిజం చెపుతాం యాచారం మండల నల్లవెల్లి గ్రామంలో బీజేపీ పార్టీ నుంచి వివిధ పార్టీల నుంచి సీనియర్ నాయకులుకార్యకర్తలు ఈ రోజు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో జిట్టే శివ దేరంగుల శ్రీను దాసరి సోమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సభావాత్ కిషన్ నాయక్ నల్లవెల్లి గ్రామ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎమ్మె శ్రీశైలం 5వ వార్డు సభ్యులు కానమోని జంగయ్య గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాసాని వెంకయ్య నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొరిగే హరికిషన్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు కంబాలపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# బీజేపీ బలవంతపు చేరికలు మానుకోవాలి

**- స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లో చేరిన స్వతంత్ర సర్పంచ్ భర్త**

**- గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారితోనే సాధ్యం**

**- మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలు అనడం జాతీయ పార్టీలకు అలవాటు**

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



ఇచ్చోడ డిసెంబర్ 26(నిజం చెపుతాం) : బజార్ హత్నూర్ మండలంలోని భూతాయి బి గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్ గా గెలుపొందిన గారులే పూజ భర్త జేజేరాం మరియు ఉప సర్పంచ్ సూర్యకాంత్ లతో పాటు యువకులు నగనాథ్ శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిస్తే ప్రజల మద్దతుతో విజయం సాధించానని, తనకు బలవంతంగా బీజేపీ కండువా కప్పి విజయం బీజేపీ ఖాతాలో వేశారని అన్నారు. కానీ నేనెప్పుడూ ప్రజల మనిషిని ప్రజల కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి అభ్యర్థులను గెలిపించుకునే దమ్ము లేకనే స్వతంత్ర అభ్యర్థులను, బీఆర్ఎస్ సర్పంచులకు పాగా వేస్తున్నారని అన్నారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలే అనడం జాతీయ పార్టీలకు అలవాటే అన్నారు. భూతాయి బి గ్రామ అభివృద్ధి పూర్తిగా తన బాధ్యత అని, కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. వీరితో పాటు నాయకులు వికాస్ పాల్గొన్నారు.

# ప్రసాద్ నేత ఆధ్వర్యంలో ఘనంగా అభినందన సన్మాన కార్యక్రమం!!






**- నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం**

**- పెద్ద ఎత్తున పాల్గొన్న నేతకాని కులస్థులు**

జన్నారం,డిసెంబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)నేతకాని కులస్థులు ఒకే మూటిమీద ఉంటేనే తమ హక్కులు సాధించుకోవచ్చని నేతకాని మహర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత ఒక ప్రకటనలో తెలిపారు.నేడు జన్నారం మండల కేంద్రంలోని ఒక హోటల్ లో నిర్వహించిన నేతకాని అభినందన సన్మాన కార్యక్రమంలో జన్నారం మనడలం నుండి నేతకాని సమాజం నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతకాని సమాజం నుండి గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తపాలపూర్ సర్పంచ్ మురిమడుగుల కవిత-రాజన్న,మహమ్మదాబాద్ సర్పంచ్ రామాటెంకి శంకరయ్య,దేవునిగూడ సర్పంచ్ రామటెంకి రాజేష్,మొర్రిగూడ సర్పంచ్ తాళ్లపెల్లి విజయ-లచ్చన్న,ధర్మారం ఉపసర్పంచ్ దుర్గం మహేందర్,చింతలపల్లి ఉపసర్పంచ్ తాళ్లపెల్లి లావణ్య,తిమ్మాపూర్ వార్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్,కుకటికర్ల సుధాకర్,కుకటికర్ల మల్లేష్,కుకటికర్ల శంకర్,పెరుగు వెంకట్,కిష్టపూర్ వార్డు సభ్యులు బండారి అమృత-స్వామి,చింతగూడ వార్డు సభ్యులు దుర్గం నందయ్య,కామన్ పల్లి వార్డు సభ్యులు జునుగురు గంగజల-గణేష్,జునుగురు సుమలత-చంద్రశేఖర్,కవ్వాల్ వార్డు సభ్యులు తుడుం శేఖర్,మహమ్మదాబాద్ వార్డు సభ్యులు సునారికారి రమేష్,మురిమడుగు వార్డు సభ్యులు ఇంధన్ పల్లి శంకరయ్య,మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు జాడి గంగాధర్,సీనియర్ నాయకులు బోర్లకుంట ప్రభుదాస్,నేతకాని సంఘం మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకటేష్ నేత,రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ నేత,జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్ మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ యాదగిరిగుట్టలో విహెచ్ పి ఆందోళన

యాదగిరిగుట్ట,డిసెంబర్26(నిజంచెపుతాం) బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న మారణకాండను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ యాదాద్రి ప్రఖండ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం బంగ్లాదేశ్ జిహాదీల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రచార ప్రముఖ్ దూశెట్టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్లో గత కొద్ది కాలంగా హిందువులపై హిందూ దేవుళ్ళపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో హిందూ యువకుడు దీపు చంద్ర దాస్ను అతి దారుణంగా కొట్టి చంపిన ఉదంతం తీవ్ర దిగ్భ్రాంతిని చేస్తుందని, ప్రాణ రక్షణ కల్పించాల్సిన చోట, ఒక యువకుడిని గుంపుగా చేరి ప్రాణాలు తీయడం అనాగరిక చర్య అని, ఇది ముమ్మాటికీ మానవత్వానికే మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పునారవృతమైతే తీవ్ర చర్యలు ఉంటాయని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి సంతోష్ రెడ్డి,బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ భరత్ కుమార్,జిల్లా సహ సంయోజక్ శ్రవణ్ కుమార్, వి హెచ్ పి జిల్లా కోశాధికారి రవీందర్,జిల్లా ధర్మచార్య ప్రముఖ్ అనిల్ ,గోరక్ష జిల్లా ప్రముఖ్ నవీన్,జ్ఞానేందర్,.హరీష్ కుమార్ ,రాజపేట మండల కార్యదర్శి ఓం ప్రకాష్,రవీందర్,బాలకిషన్,గణేష్ కుమార్, సాయి,ప్రణయ్,ప్రవీణ్,మల్లేశ్,నరసింహ,నరేందర్,శ్రీకాంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

**- గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు 6వ తరగతి నుండి 9వ తరగతిలో**

**- ప్రవేశమునకై 2026-27 విద్యా సంవత్సరానికి**

ఇచ్చోడ డిసెంబర్ 26(నిజం చెపుతాం):తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులకు 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవటానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ , ఎస్టి, బిసి, మరియు జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు 6వ తరగతి నుండి 9వ తరగతి లో ప్రవేశమునకు నోటిఫికేషన్ వచ్చియున్నది.

అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలి. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు క్రింది వెబ్సైట్లను దర్శించండి.

వెబ్సైట్

ఒఒఒ.ఠశ్రీఞఒ.ఠవ్ఞఞ.శీతీస.ఱఅ

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సూచనలు

అప్లికేషన్ ప్రారంభ తేదీ

11-12-2025

అప్లికేషన్ చివరి తేదీ

21-01-2026

ప్రవేశ పరిక్ష తేదీ

22-02-2026

ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు

1. అభ్యర్థులు తమ అర్హతలను పరిశీలించుకుని తేది 11-12-2025 నుండి 21-01-2026 వరకు ఆన్లైన్లో రూ.100/- రుసుము చెల్లించి ధరఖాస్తు చేసుకొనవచ్చును. ఒక ఫోన్ నెంబర్తో ఒక ధరఖాస్తు మాత్రమే చేయవచ్చును.
2. అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేసినచో అట్టివారిపై సెక్షన్ 416 అఫ్ ఋజ 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు చేపట్టబడును.
3. విద్యార్థుల ఎంపికకు "పాతజిల్లా" ఒక యూనిట్గా పరిగణింపబడుతుంది.లయాల సంస్థ

# కబడ్డీ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన జాన్సన్ నాయక్

జన్నారం,డిసెంబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలకేంద్రంలోని రాంపూర్ గ్రామంలో ఆర్ కె పి ఎల్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,సీనియర్



నాయకులు,యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వార్డు సభ్యులు

జన్నారం,డిసెంబర్ 26,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన జాటోత్ నందు,సుజాత-యశ్వంత్, భూక్య దేవేందర్,బాదావత్ శ్రీను,లావుడ్య వజ్ర-రవి స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని,గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలన్న,సంక్షేమ పథకాలు అందాలన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.అభివృద్ధి చేసే వాళ్ళ సమక్షంలోనే పని చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేసిన రాక్స్ యూత్ అసోసియేషన్

రాజపేట,డిసెంబర్26 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రానికి చెందిన కొత్త ఎల్లమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. రాక్స్ యూత్ అసోసియేషన్ లో సభ్యుడైన మృతురాలి కుమారునికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఒక మిత్రుని కుటుంబానికి పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందజేసిన రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నమిలె నరేష్ గౌడ్, వార్డు సభ్యులు సట్టు రవీందర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట,డిసెంబర్26 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం, రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తమ కుటుంబానికి,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంలో నిలబడి నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతు.. నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో ఇల్లు లేనిఅర్హులైన అందరికీ



దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

అడ్డ గూడూరు: డిసెంబర్ 26 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామంలో కప్పల రామచంద్రు చిన్న కుమారుడు కప్పల సింగరయ్య అకాల మరణం చెందాడు వారికి ఇద్దరు చిన్నపిల్లలు సింగరయ్య దశదినకర్మకు ధర్మారం మాజీ ఉపసర్పంచి మేకల సుజాత జగన్ 70వేల రూపాయలు (70.000) ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# 101వ సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా సీపీఐ పార్టీ జెండా ఆవిష్కరణ

**-జనవరి 18న ఖమ్మం జిల్లాలో 100 సంవత్సరల వ్యవస్థాపక దినోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**- సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**



మోటకొండూరు:డిసెంబర్26(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలోని 101వ సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలతో కలసి జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై సిపిఐ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ 1925లో పార్టీ స్థాపించడం జరిగింది.భారతదేశానికి స్వతంత్రం పోరాటంలో ముందుండి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అదేవిధంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత మన తెలంగాణ బ్రిటిష్ పాలనలో ఉన్నది,మన తెలంగాణ మనకు కావాలని ఆ రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ వెట్టి చాకిరి విముక్తి దున్నేవారికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన పార్టీ భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీ ఆనాటి నుండి ఈ నేటి వరకు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలో అడుగుపెడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లాలో జనవరి 18న జరిగే 100 సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవం లక్షలాది మందితో జనవరి 18న జరిగే బహిరంగ సభకు తరలి వెళ్దాం ఈ వంద సంవత్సరాల వ్యవస్థాపక సభను విజయవంతం చేద్దాం అని మోటకొండూరు మండలలో పార్టీ శేషలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు,బోల శ్రీనివాసు,బీరకాయల మల్లేష్,జీవికలపల్లి పాండు,బొలగాని అశోక్, జీవికిలపల్లి గణేష్,రేగు యాదయ్య,బీరకాయల మధు,ఎండి.వంశీ కుమారస్వామి,రేగుపాండు,గడ్డం శీను,కట్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# డిండి పట్టణ సర్పంచ్ రవిని సన్మానించిన డిండి క్రికెట్ క్లబ్ సభ్యులు

డిండి డిసెంబర్ 26, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం డిసిసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ.. నా యొక్క గుర్తింపు డిండి క్రికెట్ క్లబ్ నుంచి వచ్చిందని, పూర్వ అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి సభ్యులు ఎంఎ కలీం, ఏటి కృష్ణ, జయవర్ధన్, గడ్డమీది సాయి, కిట్టు,ప్రశాంత్, రవిశంకర్, రహమద్ ఖాద్రి, బాల్రాజ్, శోభన్,సాయి , వంశీ, శ్యామ్, అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




డిండి క్రికెట్ క్లబ్ సభ్యులు

# సర్పంచ్ యెర్ర సోమిరెడ్డిని సన్మానించిన అంబేద్కర్ యువజన నాయకులు

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 26(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన ఎర్ర సోమిరెడ్డిని సన్మానించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వారికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుని మార్గంలో గ్రామంలో ప్రజా సమస్యలు శాంతియుతంగా పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని గౌతమ బుద్ధుని జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో భూషి నర్సింగరావు ఇర్రి బాబు ఇంజమూరి నరేష్ ఇంజమూరి మత్స్యగిరి భూషి నర్సింగ్ ఇంజమూరి తేజ తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా గెలిచిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్ 26 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలిచే కార్యక్రమం శుక్రవారం నాడు భువనగిరి లోని ఎస్.ఎల్.ఎన్.ఎస్ లో ఘనంగా నిర్వహించబడింది.జిల్లాలోని 17 మండలాల పరిధిలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్లు,ఉపసర్పంచ్లు మరియు వార్డు సభ్యులకు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర,జిల్లా స్థాయి ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి ధ్యానంద్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు.ముఖ్యంగా కుమ్మర సంఘం నుంచి వచ్చిన నాయకులు రాజకీయంగా ఎదగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని పేర్కొన్నారు.ఈ స్థాయికి ఎదగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సభలో రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్,వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య,రాష్ట్ర ప్రజల శంకరయ్య లు పాల్గొన్నారు.అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం ప్రత్యేకంగా పాల్గొని వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వృత్తిదారులు,ముఖ్యంగా కుమ్మర సంఘానికి చెందిన వారు రాజకీయంగా మరింత చైతన్యం కావాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని,ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి తరిపెల్లి ప్రవీణ్,కోశాధికారి తాడూరు ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు గంగదారి పరమేశ్వర్,రాజకీయ విభాగం జిల్లా అధ్యక్షులు మారుపాక బిక్షపతి,ప్రచార కార్యదర్శి గుమ్మడవెల్లి భాస్కర్,జిల్లా మీడియా విభాగం అధ్యక్షుడు గంగదారి శ్రావణ్ కుమార్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు,17 మండలాల కార్యవర్గాలు,గ్రామ స్థాయి నాయకులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్లు,ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి,పుష్పగుచ్ఛాలు అందజేశారు.ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలని నాయకులు సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఇలాంటి రాజకీయ చైతన్యం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలన్నదే ఈ సభ ప్రధాన సందేశమని వక్తలు స్పష్టం చేశారు.జిల్లా కమిటీ నుంచి మండల,గ్రామ కమిటీల వరకు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాయకత్వం అందించాలని పిలుపునిచ్చారు.ఈ సన్మాన కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో తొలి మెట్టుగా,ఆదర్శంగా నిలుస్తుందనే అభిప్రాయం సభలో వ్యక్తమైంది.ఈ విషయాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం తెలియజేశారు.



# మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి గారినీ మర్యాదపూర్వకంగా కలిసి న యువకులు

ఇల్లంతకుంట డిసెంబర్ 26(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి గారినీ మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ మీసాల కనకరాజు, గుర్రాల రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల నాని,సంగెం రూపేశ్ తదితరులు పాల్గొన్నారు



# నేటితో సిపిఐ పార్టీకి 100సంవత్సరాలు పూర్తి





**- కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి గారి ఆశయ సాధనలో ముందుకు వెళ్తాం**

ఇల్లంతకుంట డిసెంబర్ 26(నిజం చెపుతాం)మండల కార్యదర్శి కామ్రేడ్ తీపిరెడ్డి తిరుపతి రెడ్డిఇల్లంతకుంట:నాటికి 100సంవత్సరాల సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ తీపిరెడ్డి తిరుపతి రెడ్డి గారు జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న కన్పూర్ లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగిన నాటి నుండి దేశ స్వతంత్ర పోరాటం తో పాటు, హక్కుల కోసం కూడా బ్రిటిష్ వారితో పోరాటాలు చేసిందని, తెలంగాణా విలీనం కోసం రైతాశీగ సాయుద పోరాటం చేసి లక్షలాది ఎకరాల భూమి పంచి, నిజాం నిరంకుశ పాలనను అంతం చేసిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సైతం కార్మిక హక్కులు, జి ఓ ల అమలు కోసం పోరాటం చేస్తోందని, కనీస వేతనాలు, కార్మికులు ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలని, కనీసం వేతనశీ 26 వేలు ఇవ్వాలని పోరాటలు చేస్తోందని 100 సంవత్సరాలు గడిచిన నూతనోత్సాహం తో ముందుకు వెళుతోందని, జనవరి 3 న జిల్లాలో 100 సంవత్సరాల సందర్భంగా కార్యక్రమం నిర్వహిస్తామని, జనవరి 18 న ఖమ్మం లో 5 లక్షల మందితో ముగింపు సభ ఉంటుందని, 40 దేశాల నాయకులు పాల్గొంటున్నారు అని, 15 వేల మందితో జనసేవాదల్ కార్యకర్తల కావాతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్, కౌన్సిల్ సభ్యులు సావనపెల్లి మల్లేశం మండల నాయకులు ముత్యాల మల్లారెడ్డి, జుట్టు అఖిల్, వేములవాడ హరీష్, సావనపెల్లి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో శక్తి యాప్‌పై అవగాహన

ఆదోని, డిసెంబరు 26:ఆదోని మండలం ఆరేకల్లు గ్రామంలో ఉన్న బీసీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఆదోనిశక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదోనిశక్తి టీం సభ్యులు బాల భాస్కర్, మల్లప్ప పాల్గొని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు శక్తి యాప్ డౌన్లోడ్ విధానం, ఉపయోగాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణ, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు, గర్ల్ మిస్సింగ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1098, 1930తో పాటు శక్తి యాప్ నంబర్ గురించి వివరించి, అవసర సమయంలో వెంటనే వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని, విద్యార్థినులకు ఇచ్చిన అవగాహనపై అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు బాలికల్లో ధైర్యం, భద్రతాపై అవగాహన పెంచుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# వర్గ దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిస్టులు వుంటారు



**- రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడికోవాలి**

**- సిపిఐ ప్రస్తావన లేనిదే భారత దేశ చరిత్ర లేదు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**

**- కాకినాడ జిల్లా లో సీపీఐ వందేళ్ళ పండుగ సంబరాలు**

**- సామర్లకోట ప్రదర్శన-బహిరంగ సభ**

కాకినాడ, సామర్లకోట డిసెంబర్ 26 (నిజం ప్రతినిధి):రాజ్యాంగాన్ని దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని మధు అన్నారు. సీపీఐ శత దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోట లో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మెహర్ కాపెక్స్ సెంటర్ నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా సీపీఐ కార్యాలయం కు చేరుకున్నారు ముందుగా అక్కడ సీపీఐ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు మాస్టర్ ఎగరవేశారు పార్టీ కార్యాలయం పున నిర్మాణ ఫలకాన్ని తాటిపాక మధు ప్రారంభించారు అనంతరం జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉందిని అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుందిని కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయిని మధు విమర్శించారు ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహనీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయిని మధు అన్నారు పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు సానుభూతి పరులు అధికారం లోకి వచ్చారని మధు గుర్తు చేశారు సీపీఐ వందేళ్ళ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకు వేలాడతామని మధు పిలుపు నిచ్చారు.ఇంకా ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, శాఖ రామకృష్ణ, అన్నవరం, బొబ్బిలిశ్రీను, పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు, కట్ట సత్యనారాయణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై బాబు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నాని స్టాలిన్, మునిసిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నంద కిషోర్, బొత్స శ్రీనివాస, లక్ష్మి నారాయన, రైల్వే హమాలీ వెంకటేశ్వరావు, జట్ల రామకృష్ణ, సెక్యూరిటీ మధు అనిల్, మహిళా సమాఖ్య అరుణ కేశవరపు అప్పలరాజు ప్రజానాట్య మండలి మడగల రమణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు సభ అనంతరం పార్టీ సీనియర్ నాయకులు కు సన్మానం చేసారు





## లా విద్యార్థులకు ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన




కాకినాడ,డిసెంబర్ 26(నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పీఎస్ఆర్ లా కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ట్రాఫిక్-1 పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే 108 లేదా 112కు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారిని గోల్డెన్ అవర్లోపు ఆసుపత్రికి చేర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులను రక్షించిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.25,000 విలువైన గుడ్ సమ్మరీ రివార్డు అందజేస్తారని వివరించారు. కాబోయే లాయర్లుగా సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ నడిపే వారు సీటు బెల్ట్ వాడాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, నష్టాలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్, మాడిఫైడ్ సైలెన్సర్ల వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్ఫోన్ వినియోగం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్స్, లైన్ క్రాసింగ్, సిగ్నల్ క్రాసింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను యంత్రాల ద్వారా ప్రదర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాహనాలకు ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరాల విభాగంలో భాగంగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్ స్కీమ్స్, ఆన్లైన్ ఉద్యోగ మోసాలు, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించారు. 112/100, 1930, 1972 హెల్ప్లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సురేష్ రెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు




**– సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి సేవలు అభినందనీయం : డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి**

అనపర్తి డిసెంబర్ 26 (నిజం చెపుతాం దినపత్రిక) స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి నాలుగవ వర్ధంతిని రామవరం గ్రామంలో ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి చిత్రపటానికి అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, విశాఖపట్నం గౌతమి సంస్థల అధినేత సత్తి రామకృష్ణారెడ్డి తదితర ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్,ధాత్రి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంపిక చేసిన పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు అందించే ఉచిత స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి గార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సురేష్ రెడ్డి భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కుటుంబ సభ్యులు, మిత్రులు నిర్వహిస్తున్న ధాత్రి ట్రస్ట్ సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పంపిణీ పేద విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో సుమారు రూ.8 లక్షలకు పైగా వ్యయంతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రెండు రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ముఖ్యంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు, మిత్రుల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరు గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి, కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మల్లిడి శివకుమార్ రెడ్డి, ట్రెజరర్ నల్లమిల్లి శివ సాయినాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రూత్ వివేకామృతం విజయోత్సవాల్లో భగవద్గీత ప్రవచనాలు

**- శివస్థితి - సాక్షీభూతం పై శ్రీ వివేకానంద ప్రభూజీ ఆధ్యాత్మిక బోధనలు**




బిక్కవోలు,డిసెంబర్ 26 (నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న ట్రూత్ వివేకామృతం విజయోత్సవ వేడుకలు ఏడవ రోజుకు చేరుకొని ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గురువు శ్రీ వివేకానంద ప్రభూజీ శివస్థితి,సాక్షీభూతం అనే అంశంపై సాధకులకు ఆధ్యాత్మిక విద్యను ఉపదేశించారు. మానవ జీవితంలో అరిషడ్వర్గాలను అధిగమించేందుకు అవసరమైన సులభమైన వేదవిజ్ఞానాన్ని స్పష్టంగా వివరించారు. విజయోత్సవాల్లో భాగంగా శనివారం (డిసెంబరు 27) సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు శ్రీ వివేకానంద ప్రభూజీ భగవద్గీత ప్రవచనాలు అందించనున్నారు. మానవుణ్ని మాధవుడిగా మలచగల మహామంత్రంగా భగవద్గీతలోని అంతరార్థాలను సర్వసాధారణ ప్రజలకు సులభంగా వివరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అమృతతుల్యమైన ఈ దివ్య జ్ఞాన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని, సాధకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు సర్వులూ ఆహ్వానితులేనని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## హసన్ బాద హైస్కూల్లో వీరబాల దినోత్సవం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 26..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో వీర బాల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు, మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు, దక్షిణా మూర్తి తదితరులు అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమార్తెలు ఫతే సింగ్,జోరూవర్ సింగ్ ధైర్య సాహసాలు గురించి వక్తలు కొనియాడారు.చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి విద్యతో పాటు ధైర్యసాహసాలు కలిగి ఉండాలని హితవు పలికారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో డిసెంబర్ 26.. నిజం చెపుతాం న్యూస్... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు కమిటీ కార్యదర్శి సిర్రా సురేష్, అధికార ప్రతినిధి వనుం వీరబ్రహ్మం, కూటమి పార్టీ శ్రేణులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మం మతం కాదు జీవన విధానం

**- కష్టాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యమే నిజమైన ఆధ్యాత్మికత**

**- సనాతన ధర్మ విలువలను గ్రహించాలి : హిందూ సమ్మేళనంలో నల్లమిల్లి**




అనపర్తి డిసెంబర్ 26 (నిజం చెపుతాం దినపత్రిక )తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరులోని శ్రీ దత్త నాగసాయి ఆనందాశ్రమంలో ఆర్ఎస్ఎస్ 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత్మాత చిత్రపటానికి పుష్పార్చన చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ హిందూ ధర్మం అనేది మతం కాదని, అది భారతీయ జీవన విధానమని పేర్కొన్నారు. ఆధ్యాత్మికత అంటే పూజలు, యజ్ఞాలు, హోమాలు మాత్రమే కాదని, మనిషి జీవన శైలిని మార్చే మార్గమని తెలిపారు. భగవంతుడిని కష్టాలు తొలగించమని కాకుండా కష్టాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని ఇవ్వమని ప్రార్థించాలన్నారు. భారతీయ సనాతన సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతుందన్నారు. జపాన్ వంటి దేశాలు సంస్కృతం, వేదాల అధ్యయనానికి ప్రాధాన్యం ఇస్తున్నాయని, కానీ మనమే పాశ్చాత్య సంస్కృతి వైపు మళ్లుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రామాయణం, మహాభారతాల పాత్రల ద్వారా మనకు జీవన విలువలు బోధించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా స్వామిని పూర్వజానంద సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇష్టంతో పని చేయాలని, నిత్యం భగవన్నామస్మరణతో రోజు ప్రారంభించాలని సూచించారు. మంచి అలవాట్లతోనే మనిషి ఆలోచన విధానం మారుతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆంధ్ర ప్రాంత కార్యకరిణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ హిందువులంతా కుల బేధాలను విడిచి ఐక్యంగా ఉండాలని, దేశ ఔన్నత్యానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అనపర్తి నియోజకవర్గం, మండల, పొలమూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

## పిఠాపురం భాష్యం పాఠశాలలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం



పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 26ఈరోజు వైయస్సార్ గార్డెన్స్ భాష్యం పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా, ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కంటి వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందించడంతో పాటు, కంటి అద్దాల కోసం సలహాలు కూడా ఇవ్వబడ్డాయి. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలపర్తి వేణు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడాలంటే ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ వైస్ చైర్మన్ శ్రీ హనుమంతరావు అలాగే జోనల్ ఇంచార్జ్ శ్రీ వి గోవిందరాజు ఆదేశాల మేరకు తమ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్య బృందానికి, ఉపాధ్యాయులకు మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూఈ కంటి వైద్య శిబిరం ద్వారా విద్యార్థుల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లీబిడ్డల ఆరోగ్యానికి అండగా '102 అమ్మఒడి' సేవలు








**- జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న 102 సేవలు**

**- మహిళలకు వైద్యసేవలు అందించడంలో కీలకపాత్ర**

**- సకాలంలో పరీక్షలతో సురక్షిత ప్రసవాలు**

మహబూబాబాద్,26,డిసెంబర్,జిల్లా ప్రతినిధి,(నిజం న్యూస్)తల్లీ-బిడ్డల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న '102 అమ్మఒడి' సేవలు మహబూబాబాద్ జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నాయి.గర్భం దాల్చిన తొలి నెల నుంచే ప్రసవం పూర్తయ్యే వరకు ప్రతి దశలో మహిళలకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో 102 అమ్మఒడి వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఏడు 102 వాహనాలు 24 గంటలూ అందుబాటులో ఉండి, ఏ ఒక్క గర్భిణీ కూడా ఇబ్బంది పడకుండా సేవలు అందిస్తున్నాయి.సకాలంలో పరీక్షలతో సురక్షిత ప్రసవాలు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకునేలా జిల్లా ఆసుపత్రులు, పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్లకు గర్భిణీలను తరలించే బాధ్యతను 102 అమ్మఒడి వాహనాలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి దీంతో రక్తహీనత, రక్తపోటు, శిశువు కదలికలు వంటి కీలక సమస్యలను ముందుగానే గుర్తించి తక్షణ చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నారు ప్రసవానంతరం కూడా క్షేమంగా ఇంటికి కేవలం పరీక్షలకే కాకుండా, సురక్షిత ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చడం కూడా 102 సేవల ప్రత్యేకత.అత్యవసర పరిస్థితుల్లో నిమిషాల్లో స్పందించడం వల్ల ప్రజల్లో ఈ సేవలపై నమ్మకం మరింత పెరిగింది వైద్య సేవల నాణ్యత పెరుగుతోంది షేక్ నజీరుద్దీన్, ప్రోగ్రామ్ మేనేజర్ ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయని, ఎక్కువ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి గర్భిణీ వివరాలు సేకరించి ముందస్తు ఫాలోఅప్ ద్వారా 102 సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో మాత-శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని వివరించారు 102 అమ్మఒడితో మహిళలకు భరోసా బత్తిని మహేష్, జిల్లా మేనేజర్ 102 అమ్మఒడి వాహనాల వల్ల గర్భిణీ మహిళలు ఆసుపత్రులకు సులభంగా చేరుకుంటున్నారని, ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన పెరిగిందని తెలిపారు.సమయానికి పరీక్షలు, సమయానికి ప్రసవాలు అన్నీ సాఫీగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## బటర్ఫ్లై లైట్స్ స్విచ్ ఆన్ చేసిన చైర్మన్



జడ్చర్ల డిసెంబర్ 26 (నిజం చెపుతాం) శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం సాయంత్రం 3వ వార్డు లో కల్వకుర్తి రోడ్ లో బట్టర్ ఫ్లై లైట్స్ స్విచ్ఛాన్ చేసి వెలిగించడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కోనేటిపుష్పలత లైట్స్ స్విచ్ఛాన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, సతీష్ ,మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, కోడగల్ సర్పంచ్ సాయిరెడ్డి, 3వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు అనంతకిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎలక్ట్రీషియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టేకులకుంట తండ సర్పంచ్ మాలోత్ విజయ-ప్రతాప్ సింగ్ కి పి హెచ్ డి పట్టా - విద్య, సేవల సమ్మిళిత విజయం!



నెక్కొండ మండలం 25 డిసెంబర్ 2025(నిజం చెపుతాం న్యూస్):స్థానిక నాయకురాలు, టేకులకుంట తండ సర్పంచ్ మాలోత్ విజయ-ప్రతాప్ సింగ్ తాజాగా పీహ్.డి (గ్రాష్ట్రణ) పట్టా జయకారాలతో పొందారు.విజయ-ప్రతాప్ సింగ్ తమ పరిశోధనలో గ్రామాభివృద్ధి, సామూహిక వ్యవస్థల సామర్థ్య వృద్ధి మరియు స్థానిక సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలను పరిశీలించి విశ్వవిద్యాలయం నుంచి అత్యుత్తమ మార్కులతో పి హెచ్ డి పట్టా పొంది సమర్థించారు.ఈ విజయం ఎప్పుడూ తండకే పరిమితం కాకుండా గ్రామస్థులందరికీ ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని డాక్టర్ విజయ-ప్రతాప్ సింగ్ తెలిపారు,"గ్రామ సేవే నా ధ్యేయం. పాఠశాల పిల్లలలో విద్యాభిలాష పెంపొందించడం, వ్యవసాయంలో సాంకేతికతను తీసుకొస్తూ రైతుల ఆదాయాన్ని పెంచడం - వీటిని నా పరిశోధన ద్వారా మరింత ముందుకు నడిపే అవకాశం దక్కింది.అని స్థానిక ప్రజలు, ప్రతినిధులు, విద్యాసంస్థల డీన్‌లు తండ ప్రజలు డాక్టర్ విజయ-ప్రతాప్ సింగ్ ను అభినందించారు.గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు అతడి సేవా భవిష్యత్తుకు మరింత ఆశాజనకంగా స్పందించారు."మేము గర్వంగా ఉన్నాం - డాక్టర్ విజయ-ప్రతాప్ సింగ్ పి హెచ్ డి తో గ్రామ సేవలో పండితుడిగా నిలిచారు" అని స్థానిక రైతులు కూడా అభినందనలు తెలిపారు.అదే విధంగా లంబాడీ జె ఏ సి కన్వీనర్ భూక్యా వెంకన్న -మమత మాట్లాడుతూ-విద్యకి పదవి, సేవలు అడ్డం కాదని గ్రామపంచాయతీ కి సేవలను అందిస్తూ ప్రజల మన్నలను పొంది పి హెచ్ డి పూర్తి చేసిన లంబాడీ బిడ్డ అయినా మాలోత్ విజయ-ప్రతాప్ సింగ్ లను శుభాకాంక్షలు తెలిపారు.

# రామగుండంలో.. మైసమ్మ ఆలయం పునర్నిర్మాణం ప్రారంభంచేసిన-రామగుండం ఎస్.ఐ సంధ్యారాణి



రామగుండం డిసెంబర్ 26, (నిజం న్యూస్)రామగుండం పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ ముఖద్వారం పక్కన గల,మైసమ్మ దేవాలయాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కూల్చివేశారు. పవిత్రమైన దేవాలయాన్ని రాత్రికి రాత్రే నేలమట్టం చేయడంతో స్థానిక భక్తులు,హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి.శుక్రవారం ఉదయం ఈ ఘటన వెలుగులోకి రావడంతో..స్థానికులు షాక్‌కు గురయ్యారు. విషయం తెలుసుకున్న రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా స్థలానికి చేరుకుని,పరిస్థితిని సమీక్షించారు.ఆలయ విధ్వంసం జరిగిన తీరును పరిశీలించారు.హిందూ యువవాహిని నాయకుడు పైతరీ రాజు ఆధ్వర్యంలో.. పెద్ద సంఖ్యలో భక్తులు రామగుండం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మతపరమైన నమ్మకాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.దుండగుల చర్యకు వెనకాడకుండా,హిందూ యువవాహిని ఆధ్వర్యంలో.. భక్తులందరూ కలిసి, కూల్చివేసిన చోటే తిరిగి ఆలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించారు. తిరిగి పునరనిర్మాణం చేసిన అలయం ఎదుట రామగుండం ఎస్ఐ సంధ్యారాణి,తూండ్ల శ్రీనివాస్ పటేల్,జాగటి శ్రీకాంత్,మద్ది అన్వేష్ లు కొబ్బరి కాయలు కొట్టి అమ్మ వారికీ సమర్పిచారు.ఈ కార్యక్రమం లో హిందూ యువ వాహిని కార్యకర్తలు పులి నరేష్,తాడూరి సాయి కృష్ణ,బండి రమేష్, మామిడి సాయి చరణ్, సోను సాగర్, రాజశేఖర్,గన్న సాయి, రాకేష్,ఉదరి సంజీవ్, అలకుంట మహేష్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ని సన్మానించిన ముస్లిం పెద్దలు..





బయ్యారం:డిసెంబర్.26.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా ప్రవీణ్ నాయక్ విజయం సాధించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన ప్రవీణ్ నాయక్ ని కొత్తపేట గంధంపల్లి మజీద్ కమిటీ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుస్సేన్ ఖాన్,హైమద్,పాషా,నామాల పాడు పాషా,బాబా,కలిముద్దీన్ పాషా, కొత్తగూడెం పాషా,ముకుందపురం రంజాన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొని,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని,గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండి నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్, ఇస్మాయిల్,అబ్బాస్,మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ నిర్వాసితులకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి- ఎమ్మెల్యే అభివృద్ధి రెడ్డి



జడ్చర్ల డిసెంబర్ 26, (నిజం చెపుతాం)గతంలో కేసీఆర్ ను వాళ్లు కలవడానికి వెళ్ళినప్పుడు ఎందుకు అరెస్టు చేయించారో చెప్పాలిక్షమాపణ చెప్పిన తర్వాతే పాలమూరులో సభపెట్టాలిపాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్ కుఅనిరుధ్రెడ్డిడిమాండ్పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పిన తర్వాతనే పాలమూరులో సభ పెట్టాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. పాలమూరు ప్రాజెక్టుపై ఆందోళనలు చేస్తామని, భారీ బహిరంగ సభను కూడా నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన అనిరుధ్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టు ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ ను కలవబోతే వారిని కలవకపోగా ఎందుకు అరెస్టు చేయించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో పెట్టించారనీ ప్రశ్నించారు. కేసీఆర్ తాను కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చినా ఆ తర్వాత ఈ ప్రాజెక్టును గాలికివదిలేసారని విమర్శించారు. గతంలో నార్లాపూర్ కు వెళ్లి పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిపోయిందని ప్రకటించిన కేసీఆర్ ఇప్పుడు ప్రాజెక్టులో 70శాతమే పూర్తయిందని, మరో 30 శాతం పనులు కాలేదని ఇప్పుడు మాట ఎందుకు మార్చారని అనిరుధ్ రెడ్డి నిలదీసారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ నీటి నిల్వను పెంచుకోవడానికి 32 వేల కోట్ల రుపాయలను కేసీఆర్ కేటాయించారని గుర్తు చేసారు. కేసీఆర్ కు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై నిజంగా ప్రేమ ఉంటే కాళేశ్వరానికి అదనపు టీఎంసీ కోసం ఇచ్చిన 32 వేల కోట్ల రుపాయలు ఉదండాపూర్ రిజర్వాయర్ కు, పాలమూరు ప్రాజెక్టుకు ఇచ్చి ఉంటే పాలమూరు ప్రాజెక్టు పూర్తయి ఉండేది కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అవలంభించిన ద్వంద విధానం కారణంగా పాలమూరు ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. అందుకే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై మాట్లాడడానికి కేసీఆర్ పాలమూరు కు రావడానికి ముందే ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా వారిని రోడ్డు మీదికి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని దశలవారీగా చెల్లించడంతో పాటుగా పరిహారం మొత్తాన్ని అదనంగా రూ.145 కోట్లకు పెంచారని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్ల కోసమే పాలమూరు ప్రాజెక్టును గాలికి వదిలేసిన కేసీఆర్ ఉదండాపూర్ నిర్వాసితులకు, పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతనే ఇక్కడ సభ పెట్టాలని అనిరుధ్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు కాంగ్రెస్ నాయకులు మినాజ్ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట పట్టణంలో ఘనంగా 'పూరి పండా' ప్రారంభం

## - ప్రొపరైటర్ పవన్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో వెరైటీ పని పూరీలు - అన్లిమిటెడ్ పానీ పూరి ప్రత్యేక ఆకర్షణ




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డిసెంబర్ 26(నిజం న్యూస్)నర్సంపేట పట్టణంలో రాయ్ గ్రూప్, ద్వారకాపేట రోడ్ వద్ద ప్రొపరైటర్ పవన్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా పూరి పండా ఫుడ్ స్టాల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రుచికి, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ వెరైటీగా అందిస్తున్న పని పూరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.సాధారణ పని పూరితో పాటు దహి పూరి, మసాలా పూరి, సేవ్ పూరి, స్వీట్ పూరి, పాపడి చాట్, ఆలూ చాట్, సమోసా చాట్ వంటి చాట్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా కస్టమర్లను ఆకట్టుకునేలా అన్లిమిటెడ్ పానీ పూరి సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం విశేషం. అదేవిధంగా వినూత్నంగా చాక్లెట్ పని పూరి కూడా ఇక్కడ లభ్యమవుతోంది.శుభ్రత, నాణ్యత, రుచికి అధిక ప్రాధాన్యం ఇస్తూ, సరసమైన ధరలకు ఆహార పదార్థాలు అందిస్తున్నామని ప్రొపరైటర్ పవన్ కళ్యాణ్ నాయక్ తెలిపారు. అన్ని వయసుల వారికి నచ్చే విధంగా మెనూను రూపొందించామని, పట్టణ ప్రజలకు నాణ్యమైన చాట్ ఐటమ్స్ అందించడమే లక్ష్యంగా ఈ స్టాల్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ప్రారంభోత్సవానికి వచ్చిన కస్టమర్లు పని పూరి రుచిని ఆస్వాదించి హర్షం వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలో చాట్ ప్రియులకు పూరి పండా ఒక ప్రత్యేక రుచుల కేంద్రంగా నిలవనుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా మంచి స్పందన లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బేతని యం.బి.చర్చ్ యౌవన కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా బాక్సింగ్ డే



జడ్చర్ల డిసెంబర్ 26 (నిజం చెపుతాం)క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జరిగే 26 డిసెంబర్ బాక్సింగ్ డే సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గల బేతని యం.బి చర్చ్ యౌవన కార్యవర్గం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడినాయి. వాలీబాల్ ,షార్ట్ పుట్ ,చెస్, క్యారమ్స్ ,మ్యూజికల్ చైర్, ఆసక్తికరంగా కొనసాగింపబడినాయి. ఈ కార్యక్రమాన్ని ప్రార్థనతో ఈ కార్యక్రమంలో రెవరెండ్ కె..విలియం బూత్, చైర్మన్ ఫిలమోన్, దానియేలు, జోసెఫ్ ,జాన్సన్, నతానియల్, సిఐ రత్నం, అమృత్ రాజ్, వై.జి.ప్రీతం, డేవిడ్, డ్యాని, శశిధర్ , సలమోన్, గడ్డం సాగర్ ,రవి, విజయ్ ప్రసాద్,యూత్ చైర్మెన్ సుస్మిత్, వైస్ చైర్మన్ చెర్రీ గడ్డం, సహాయ కార్యదర్శి బన్ని, కోశాధికారి రాజు , సందీప్, ప్రవీణ్, జాన్ సుందర్, కర్ణ, యాకోబ్, ప్రణీత్ , సన్నీ ,జాన్, సుందర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎల్ షద్దాయ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





మహబూబాబాద్, డిసెంబర్ 25, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మానుకోట నడి బొడ్డున కోర్టు ఎదుట ఉన్న ప్రాంగణంలో స్థానిక ఎల్ షద్దాయ్ చర్చి వారు క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై షకీర్ హాజరయ్యారు. ముఖ్య వాక్యోపదేశకులుగా హైదరాబాద్‌కు చెందిన జాన్ క్రిష్టఫర్, కార్యక్రమ అధ్యక్షులుగా పాస్టర్ అనుదీప్ పాల్గొన్నారు సందర్భంగా ముఖ్య వాక్యోపదేశకులు జాన్ క్రిష్టఫర్ మాట్లాడుతూ"మానవుని అంతరాత్మలో ఉన్న భయము, పాపబంధకల నుండి విముక్తి పొందాలంటే పాపపరిహారం అవసరం. ఆ పాప పరిహారం కోసం యేసుక్రీస్తు పరమును విడిచి భూమిపై శరీరధారిగా వచ్చి సిలువపై తన ప్రాణాన్ని అర్పించి, మరణాన్ని జయించి తిరిగి లేచి సమస్త మానవాళికి నిత్యజీవ మార్గాన్ని చూపించారు" అని సందేశం ఇచ్చారు. ఈ వేడుకల్లో పిల్లలు నాట్యాలు, నృత్యాలతో క్రిస్మస్ పండుగ యొక్క అసలు ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకలను ఉత్సాహంగా తిలకించారు.తదుపరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. అనంతరం అందరూ విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యోసేపు, మత్తయి, రవికుమార్, తిమోతి, అభిషేక్, ఎస్తేరు జయశ్రీ, ప్రవీణ్, చిన్నా, దేవరాజు, గోపి, శాంతి, బీవీ రావు, అనస్వర, స్టీవెన్, మనోజ్, చందు, బ్లెస్సి, ఉపేందర్, అబ్రహాం, నెహెమ్యా, రుతమ్మ, సీమోను, ఎస్తేరు, అరుణ్, సృజన, భద్రూలాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో ముగ్గురు స్వతంత్ర సర్పంచ్‌ల కాంగ్రెస్ పార్టీలో చేరిక



జడ్చర్ల డిసెంబర్ 26 (నిజం చెపుతాం)రాజాపూర్ మండలం మోత్కులకుంట తాండ స్వతంత్ర సర్పంచ్ సభవత్ గీత కృష్ణా నాయక్‌లి కాంగ్రెస్‌లో చేరికనాయిన్ చెరువు తాండ స్వతంత్ర సర్పంచ్ వెంకట్ నాయక్‌లి కాంగ్రెస్ పార్టీలో చేరికజడ్చర్ల మండలం ఈర్లపల్లి స్వతంత్ర సర్పంచ్ మేఘావత్ సరిత నారాయణలి కాంగ్రెస్ పార్టీలో చేరిక చేరికలతో నియోజకవర్గంలో కాంగ్రెస్పార్టీబలోపేతంగ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యానించారు

# టీటీడీ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చిన పెద్ది వెంకటేష్



జడ్చర్ల డిసెంబర్ 26 (నిజం చెపుతాం)శుక్రవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం లో టీటీడీ కి చెందిన 1-00ఎకరము స్థలంలో కళ్యాణమంటపం వెంకటేశ్వర స్వామీ గుడి నిర్మాణం చేయండి స్థలం అన్యాక్రాంతం కాకుండ కాపాడండి నిరుపేద పట్టణ ప్రజలకు కళ్యాణ మంటపం నిర్మాణం చేయండని బి ఆర్ నాయుడు చైర్మన్ టిటిడికి గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది చీఫ్ ఇంజనీర్ సూపరిండెంట్3 టీటీడీ త్వరలో ఎస్టిమేషన్ వేయిస్తాను అని హామీ ఇచ్చారు. అని పెద్దివెంకటేష్ అధ్యక్షులు తితిదే స్థలం పరిరక్షణ కమిటీ 4వ వార్డ్ కాంటెస్టెడ్ కౌన్సిలర్ తెలియ చేశారు

# ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తమ్మెర విశ్వేశ్వరరావు మాజీ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు**

తొర్రూరు డిసెంబర్ 26(నిజం చెప్పుతాం)భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు - ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తమ్మెర విశ్వేశ్వరరావు మాజీ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ తొర్రూరు మండల సమితి ఆధ్వర్యంలో తొర్రూరు విశ్రాంతి భవనం వద్ద, అమ్మపురం గ్రామంలో బూరుగు యాదగిరి ఎగరవేశారు ,హరిపిరాల కంటయపాలెంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగరవేశారు తొర్రూరు మండలంలో ఓమ బిక్షపతి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు ఎగురవేశారు. అనంతరం ఈ సందర్భంగా తమ్మెర విశ్వేశ్వరరావు మాజీ సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం -



అధ్యయనం - ఆచరణ, వీరోచిత పోరాటాలు - ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపారమైన త్యాగాలు - అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం - తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానాలను అవలంభిస్తుందన్నారు. రాజ్యాంగంను మార్చి మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటిత పర్చడానికి సీపీఐ అహర్నిశలు ప్రజలవైపు నిలుస్తుందన్నారు. అందుకే దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సీపీఐ అడుగులు వేస్తున్నామన్నారు.సమ సమాజ స్థాపన,సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, బి కే యం యు జిల్లా నాయకులు గణపుర లక్ష్మణ్, కిరణ్ కుమార్,డిహెచ్పిఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, మందపురి శ్యామ్, వార్డు సభ్యులు చైతన్య, యాకయ్య, వెంకన్న, వీరన్న, సైదులు, మల్లయ్య, యాకయ్య, కృష్ణమూర్తి, పాపయ్య, వెంకటరామ నరసయ్య, సామ్మిరెడ్డి పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలు..



**- గోదావరిఖనిలో ఘనంగా కార్మిక సన్మానం**

రామగుండం డిసెంబర్ 26,( నిజం న్యూస్)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవ వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉత్సాహంగా.. సాగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా, శుక్రవారం గోదావరిఖనిలో ఏఐటీయూసీ (ఏఐటీయూసీ) నగర సమితి ఆధ్వర్యంలో.. ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కార్మికుడు నీలం బిక్షపతిని, ఆయన సేవలకు గుర్తింపుగా ఏఐటీయూసీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఏఐటీయూసీ నగర సమితి అధ్యక్షులు అబ్దుల్ కరీం,ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ లు బిక్షపతికి శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించారు.ఈ సందర్భంగా..అబ్దుల్ కరీం మరియు చంద్రశేఖర్ మాట్లాడుతూ...వంద ఏళ్ల చరిత్ర కలిగిన సిపిఐ,ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తోందని కొనియాడారు.సమాజ సేవలో,వృత్తి ధర్మంలో నిబద్ధతతో పనిచేసే కార్మికులను గౌరవించుకోవడం పార్టీ సంప్రదాయమని వారు పేర్కొన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల వంటి కీలక సంస్థల్లో కార్మికుల పాత్ర ఎంతో విలువైనదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో.. ఏఐటీయూసీ నాయకులు,వివిధ విభాగాల కార్మికులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత గడ్డ పై ఎర్ర జెండా కు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని,నూట ఒకటో వసంతంలోకి అడుగు పెట్టిన సిపిఐ








**- రామగుండం కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ లలో ఘనంగా జరిగిన పార్టీ పతాకావిష్కరణలు**

**- అధికారం తో సంబంధం లేకుండా వందేండ్లుగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న,ఏకైక పార్టీ సిపిఐ**

రామగుండం డిసెంబర్ 26, (నిజం న్యూస్)సిపిఐ పార్టీ నూట ఒకటో వార్షికోత్సవం సందర్భంగా సీపీఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో.. శుక్రవారం గోదావరిఖని భాస్కరరావు భవన్ లో మరియు ఖని చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్,గోసిక మోహన్ లు సిపిఐ పతకాలను ఆవిష్కరించడం జరిగింది.దానికి ముందు రామగుండం నగరంలోని వివిధ డివిజన్ లోని, ఎల్బీనగర్ లో మార్కపురి సూర్య,జవహార్ నగర్ లో సిద్ర మైసయ్య,జనగామ లో తొడుపునూరి రమేష్ కుమార్,లెనిన్ నగర్ లో తాళ్ళపెల్లి మల్లయ్య ,పవర్ హౌస్ కాలనీ లో మాటిటి శంకర్,రామ్ నగర్ లో చిందం భూమయ్య లు సిపిఐ పతకాలను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం స్థానిక భాస్కరరావు భవన్లో,చౌరస్తాలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్,గోసిక మోహన్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడుతూ,దేశంలో " 1925 డిసెంబర్ 26 న సిపిఐ పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల,మహిళల కు విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉందని వారన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందని,తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి,పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో..సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించందని వారు తెలిపారు.బడుగు బలహీన వర్గాల కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం ప్రజల పక్షాన కార్మికుల, కర్షకుల పక్షాన పోరాటాలు,చేస్తున్నటు వంటి పార్టీ సిపిఐ అని వారు అన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చె జనవరి 18 న ఖమ్మం లో.. నిర్వహించే శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు,కార్మికులు, కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో..సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య,మడికొండ ఓదెమ్మ,మార్కపురి సూర్య,కన్నం లక్ష్మీనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్,రంగు శ్రీను,రేణిగుంట్ల ప్రీతం, ఆసాల రమ,శనిగరపు చంద్రశేఖర్,పార్టీ ప్రజాసంఘాల నాయకులు సంకే అశోక్,శనిగరపు తిరుమల ఆసాల నవీన్,సాదుల శివ,చిందం భూమయ్య, గొడిశల నరేష్,సిరిసిల్ల మల్లేష్,రాణవేణి సుధీర్ కుమార్,ఎర్రల రాజయ్య,గంగారపు చంద్రయ్య,పడాల కనకరాజు,జగన్,పుట్ట సాంబయ్య,రేణుక,భాగ్య మున్నీ,జెరిపోతుల దేవయ్య,పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు కన్నం లక్ష్మీనారాయణ ఎజ్జ రాజయ్య డప్పు రాజు లు పాడిన విప్లవ గేయాలు ఆలపించి, పార్టీ శ్రేణులను చైతన్యపరిచారు.

# సర్పంచ్‌గా ఎన్నికైన పూజారికి సన్మానం



జడ్చర్ల డిసెంబర్ 26, (నిజం చెపుతాం) ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల లో మారేపల్లి గ్రామ సర్పంచ్ గా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం, లో ఉన్న కృష్ణ మందిరం పూజారి వివేక్ స్వామిని పట్టణ ఆర్య వైశ్య సమాజం సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బొడ్ల విజయకుమార్ కోట్ర మధుబాబు సత్యనారాయణ సోమిశెట్టి బక్క సుమన్ గుబ్బ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**- రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రేడ్స్ పంపిణీ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:డిసెంబర్26(నిజం చెపుతాం)ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు బ్రేడ్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ముదిరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాయగిరి సహృదయ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ బ్రెడ్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజు మాట్లాడుతూ...ప్రియతమ నాయకులు వేం నరెందర్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సమస్యలను పరిష్కార దిశగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజలతో మమేకం అవుతూ...కాంగ్రెస్ పార్టీని అన్ని జిల్లాలలో సమన్వయం పరుస్తూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు సమస్యలు వివరించిన సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు,200 యూనిట్స్ కరెంట్,రైతు రుణమాఫీ,రేషన్ కార్డులు సన్నబియ్యం ప్రజా పాలనలో అందిస్తున్న ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్న ప్రభుత్వం మన ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు కొరకు ఉచిత వైద్యం 10 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లు ఖాలి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేస్తున్న నాయకుడుగా రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వేం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని శ్రీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్,జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్,భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డా కూర్ ప్రకాష్,జిల్లా కార్యదర్శి సేవాదళ్ నల్లమాస రవి,బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి బత్తిని జితేందర్,ఆంజనేయులు శ్రీనివాస్,రాజశేఖర్,సురేందర్ రాజు గౌడ్,అంకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే







రామగుండం డిసెంబర్ 26,( నిజం న్యూస్)అంతర్గాం,పాలకుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల,గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆత్మీయంగా..రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..మేజర్ గ్రామపంచాయతీలకు 10 లక్షల రూ.చిన్న గ్రామ పంచాయతీలకు 5 లక్షల రూ.సీఎం సహాయ నిధులనుండి,నూతన సంవత్సరంలో.. అందించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన,ప్రజా పాలన నేపథ్యంలో..ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రాంతాలతో పాటు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఈ నేపథ్యం లోనే,రైతులకు సాగు,తాగు నీరు అందించడంతోపాటు, సకాలంలో పంట పండించేందుకు తగిన సహకారం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా..పంట దిగుబడికి సంబంధించి గిట్టుబాటు ధరను రైతులకు అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రైతులను సంపన్నులుగా చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టిందన్నారు.సన్న చిన్నకారు రైతులను సర్కారు అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాలపై ముందుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే క్రమంలో కొత్తగా ఏర్పాటైన పాలకులు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని,పని చేయాలన్నారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ విభగల అధ్యక్షులు పాల్గొన్నారు.

# జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షులుగా కస్తూరి పులేందర్

తొర్రూరు టౌన్ డిసెంబర్ 26 (నిజం చెప్పుతాం)తొర్రూరు మండల కేంద్రానికి చెందినకవి,నటులు కస్తూరి పులేందర్ నుజాతీయ సాహిత్య పరిషత్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ ప్రాంత శాఖ అధ్యక్షులువడ్లూరి ఆంజనేయ రాజు ప్రకటించారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా అధ్యక్షులు కస్తూరి పులేందర్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో జాతీయ సాహిత్య పరిషత్ మానుకోట జిల్లా శాఖ అధ్యక్షులుగా నియమించినవడ్లూరి ఆంజనేయ రాజు, నియామకానికి సహకరించిన ఆచార్య ఉస్మానియ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప,ప్రాంత ప్రధాన కార్యదర్శి మావుడూరి సూర్యనారాయణమూర్తి,సామల కిరణ్, బండిరాజుల శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లాలో పూర్తిస్థాయిలో కమిటీ వేసి, జాతీయవాద సాహిత్యాని కృషి చేస్తానని తెలియజేశారు.

